# జనవాహిని

ప్రచురణ, తెలంగాణ, సంపుటి -08 సంచిక -29 శుక్రవారం 13-10-2023 పేజీలు -4. వెల రూ.2/-



పాలస్తీనా -ఇజ్రాయెల్ పోరులో ఏ దేశం ఎటువైపు!

8లో

## అధికారులనుమార్చినంత మాత్రాన

### . కేసీఆర్ పట్ల ప్రజాభిమానాన్ని తగ్గించలేరు : దాసోజు శ్రవణ్



హైదరాబాద్ జనవాహినిఐఏఎస్, ఐపీఎస్ లాంటి పరిపాలన అధికారులను మార్చినంత మాత్రాన తెలంగాణ ప్రజల మనసులను మార్చలేరు.. కేసీఆర్ పట్ల ప్రజాభిమానాన్ని తగ్గించలేరు అని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దాసోజు శ్రవణ్ పేర్కొన్నారు. కేసీఆర్ తెలంగాణ గుండె చప్పుడు అని ఆయన తెలిపారు. ఈ తెలంగాణకు కేసీఆర్ కావాలి.. కేసీఆర్‌కు తెలంగాణ అభివృద్ధి కావాలని చెప్పారు. కేసీఆర్ మూడోసారి తెలంగాణ సీఎం అవుతారని, దాన్ని ఎవ్వరూ ఆపలేరని దాసోజు శ్రవణ్ స్పష్టం చేశారు.వచ్చే నెలలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న ఐదు రాష్ట్రాల్లో కేంద్ర ఎన్నికల కమిషన్ భారీ ఎత్తున సీనియర్ అధికారులను బదిలీ చేసింది.

బదిలీ అయిన వారిలో కలెక్టర్లు, పోలీస్ అధికారులు ఉన్నారు. తెలంగాణలో రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, యాదాద్రి భువనగిరి, నిర్మల్ జిల్లాల కలెక్టర్లతో పాటు 13 మంది పోలీసు అధికారులు ఉన్నారు.

## భారత్‌వైపు పడిన దిగ్గజ కంపెనీల చూపు.. ఇదే జరిగితే..



ఇజ్రాయెల్ -జనవాహిని హమాస్ మధ్య గత కొన్ని రోజులుగా భీకర పోరు జరుగుతున్న సంగతి అందరికి తెలిసిందే. ఇప్పటికే కొన్ని కంపెనీలు తమ ఉద్యోగుల భద్రతను దృష్టిలో ఉంచుకుని వర్క్ ఫ్రమ్ హెూమ్ అవకాశం కల్పించాయి.మరి కొన్ని కంపెనీలు తమ కార్య కలాపాలను ఇతర దేశాలకు తరలించడానికి సన్నాహాలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం.ప్రతి సంవత్సరం ఐటీ రంగం ద్వారా బాగా లాభాలను ఆర్జిస్తున్న ఇజ్రాయెల్ పరిస్థితి నేడు ఆందోళనకరంగా ఉంది. ఈ దేశంలో గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి కంపెనీలు తమ కార్యకలాపాలను నిర్వహి స్తున్నాయి. ఇందులో లక్షల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు.అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ వంటి దేశాలకు చెందిన కీలకమైన ప్రాజెక్టులను ఇజ్రాయెల్‌లోని కంపెనీలు నిర్వహిస్తున్నాయి. యుద్ధ వాతావరణంలో ఉన్న ఈ దేశంలో నిర్వహణ సజావుగా ముందుకు సాగే సూచనలు ప్రస్తుతం కనిపించడం లేదు. కావున ఈ కంపెనీల చూపు ఇండియా వంటి దేశాల మీద పడింది.

కేవలం పరిస్థితుల ప్రభావం మాత్రమే కాకుండా.. ఐటీ కంపెనీలలో పనిచేసేవారిలో కొందరు సైన్యంలో విధులు నిర్వహించడానికి వెళ్లినట్లు సమాచారం. కావున ఉద్యోగుల కొరత కూడా ఏర్పడింది. దీంతో అవసరమైన నైపుణ్యం కలిగిన ఉద్యోగులు మనదేశంలో ఉండటం వల్ల చాలా కంపెనీలు భారతదేశంవైపు మొగ్గు చూపుతున్నాయి. ఇదే జరిగితే మనదేశంలో మరిన్ని ఉద్యోగాలు పెరిగే అవకాశం ఉంది.

## అభ్యర్థుల ఖర్చుల వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలి


### కలెక్టర్ హేమంత్ సహదేవరావు



కుమ్రం భీం ఆసిఫాబాద్ జనవాహిని త్వరలో జరుగబోయే శాసనసభ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల ఖర్చుల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో అకౌంటింగ్ టీం సభ్యులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. నవంబర్ 3వ తేదీన నోటిఫికేషన్ విడుదల, 10వ తేదీ నామినేషన్ సమర్పించేందుకు ఆఖరు తేది అని, 13న నామినేషన్ల పరిశీలన, 15న అభ్యర్థులు నామినేషన్ ఉపసంహరణ, 30వ తేదీన పోలింగ్, డిసెంబర్ 3వ తేదీన కౌంటింగ్ జరుగుతాయని, ఎన్నికల నిబంధనలు డిసెంబర్ 5వ తేదీ వరకు అమలులో ఉంటాయని తెలిపారు.ఈ క్రమంలో ఎన్నికల నిర్వహణ కోసం భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఫ్లయింగ్ స్క్వాడ్,

స్టాటిక్ సర్వేయలెన్స్ టీం, వీడియో సర్వేయలెన్స్ టీం, వీడియో పరిశీలన టీం, అకౌంటింగ్ టీమ్ లను నియమించినట్లు తెలిపారు. జిల్లాలోని 001-సిర్పూర్, 005-ఆసిఫాబాద్ నియోజకవర్గంలో జరగనున్న ఎన్నికలలో పోటీ చేయు రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ఖర్చుల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.

## ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు వార్నింగ్



న్యూఢిల్లీ,అక్టోబర్12జనవాహిని:ఇజ్రాయెల్ – హమాస్ మధ్య యుద్ధం కొనసాగుతున్నది. అయితే, హమాస్‌కు ఇరాన్ సహకారం అందిస్తుందనే ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఇరాన్‌కు వార్నింగ్ ఇచ్చారు. ఇజ్రాయెల్‌కు అమెరికా సైనిక సహాయం,
అమెరికా యుద్ధ నౌకలు, యుద్ధ విమానాలను మోహరిస్తున్నది. ఇజ్రాయెల్ ? హమాస్ మధ్య యుద్ధం కొనసాగుతున్నది. అయితే, హమాస్‌కు ఇరాన్ సహకారం అందిస్తుందనే ఆరోపణ లున్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఇరాన్‌కు వార్నింగ్ ఇచ్చారు. ఇజ్రాయెల్‌కు అమెరికా సైనిక సహాయం, అమెరికా యుద్ధ నౌకలు, యుద్ధ విమానాలను మోహరిస్తున్నది. ఈ క్రమంలో ఇరాన్‌ను జాగ్రత్తగా ఉండాలని బైడెన్ హెచ్చరించారు.

## సీఎం జగన్‌ను కలిసిన టెక్ మహీంద్ర ఎండీ సీపీ గుర్నాని



అమరావతిజనవాహిని తాడేపల్లిలోనిసీఎం నివాసంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని టెక్ మహీంద్ర ఎండీ, సీఈవో సీపీ గుర్నాని గురువారం కలిశారు. ఏపీలో విశాఖపట్నం సహా మూడు ప్రాంతాల్లో మూడు 5 స్టార్ నుంచి 7 స్టార్ హెూటల్స్ నిర్మాణానికి మహీంద్ర గ్రూప్ సంసిద్ధత వ్యక్తం చేసింది.ఒక్కో హెూటల్ నిర్మాణానికి రూ. 250 కోట్లు ఖర్చు చేయనున్నట్లు సీఎంకి మహీంద్ర గ్రూప్ ప్రతినిధులు వివరించారు.ఏపీలో పర్యాటక రంగం అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, ప్రోత్సాహకాల గురించి మహీంద్ర గ్రూప్ ప్రతినిధులతో సీఎం చర్చించారు. విశాఖ సహా మరో 2 పర్యాటక ప్రాంతాల్లో స్టార్ హెూటల్స్ నిర్మాణం చేపట్టనున్న మహీంద్ర గ్రూప్, వచ్చే 2 నెలల్లో శంకుస్థాపనకు సమాయత్తమవుతున్నట్లు వెల్లడించింది.ఈ సమావేశంలో మహీంద్ర గ్రూప్ గ్లోబల్ హెడ్, అడ్మినిస్ట్రేషన్ వైస్ ప్రెసిడెంట్ సీవీఎన్ వర్మ, క్లబ్ మహీంద్ర సీవోవో సంతోష్ రామన్, టెక్ మహీంద్ర విజయవాడ అడ్మిన్ మేనేజర్ బిరుదుగడ్డ జయపాల్ పాల్గొన్నారు.

## కేసీఆర్ నాయకత్వానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు

### – మంత్రి కేటీఆర్



హైదరాబాద్ జనవాహిని అసెంబ్లీ నియోజకవర్గాల ఇంఛార్జిల తొలి జాబితాను బీఆర్ఎస్ పార్టీ గురువారం విడుదల చేసింది. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు 54 నియోజకవర్గాలకు పార్టీకి సంబంధించిన సీనియర్ నాయకులను ఇంఛార్జిలుగా నియమించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ నియోజకవర్గాల ఇంఛార్జిలతో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మంత్రి కేటీఆర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, దిశానిర్దేశం చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో బీఆర్ఎస్‌కు అద్భుతమైన సానుకూల వాతావరణం ఉన్నదని కేటీఆర్ స్పష్టం చేశారు. గత పది సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలిపేలా అభివృద్ధి, సంక్షేమాన్ని జోడెద్దులుగా ముందుకు తీసుకెళ్లిన కేసీఆర్ నాయకత్వానికి ప్రజలు ముమ్మాటికి బ్రహ్మరథం పడుతున్నారని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గత పది సంవత్సరాలలో చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకువెళ్లి వారిని ఓట్లు అడగాలని, ఇందుకోసం 10 సంవత్సరాలలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి,
సంక్షేమ కార్యక్రమాలను మరింత విస్తృతంగా ప్రతి ఇంటి గడపకు తీసుకువెళ్లాలని పార్టీ ఇంఛార్జిలకు కేటీఆర్ సూచించారు. ప్రతిపక్ష పార్టీలకు ఎన్నికలు కేవలం హామీలు ఇచ్చేందుకు వేదికలు మాత్రమే అని బీఆర్ఎస్ పార్టీకి మాత్రం 10 సంవత్సరాలలో చేసిన ప్రగతిని ప్రజలకు వివరించే ఒక అద్భుతమైన అవకాశం అన్నారు. గత పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ పార్టీ పాలనలో సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందుకున్న ప్రతి ఒక్కరితో మమేకం కావాలని పార్టీ నాయకులకు కేటీఆర్ సూచించారు.



2లో

కాంగ్రెస్ నాయకుల ఫోన్లపై పోలీసులు నిఘా

అధికార పార్టీకి అనుకూలంగా డిజిపి వ్యవహారం

- పోలీసుల తీరుపై మండిపడ్డ రేవంత్ రెడ్డి

## పవన్ కాపుల పరువు తీసేశాడు: మంత్రి కొట్టు




పశ్చిమగోదావరి జనవాహిని చంద్రబాబు కాపు సామాజిక వర్గానికి చేసిన మేలు ఏమైనా ఉందా? అంటూ ప్రశ్నించారు డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ. గురువారం ఆయన తాడేపల్లిగూడెంలో 'కాపు నేస్తం' భారీ బహిరంగ సభలో మాట్లాడుతూ, సీఎం జగన్ పాలనలో ప్రతి ఒక్కరికి పథకాలు అందుతున్నాయన్నారు .నాలుగేళ్ల పాలనలో రూ.1492 కోట్లను కాపు సోదరీమణులకు అందించిన ఘనత సీఎం జగన్‌ది అని మంత్రి కొనియాడారు."కాపులను మోసం చేసిన వ్యక్తి చంద్రబాబు. కాపులను అణగదొక్కేందుకు ముద్రగడ కుటుంబాన్ని హింసించారు. రైలుకు నిప్పు పెట్టించి కాపులపై బాబు దొంగ కేసులు పెట్టించాడు. పవన్‌కు డబ్బులు సంపాదించడం తప్ప వేరే ఆలోచన లేదు. నమ్ముకున్న కాపుల పరువు తీసిన వ్యక్తి పవన్' అంటూ మంత్రి సత్యనారాయణ మండిపడ్డారు.

# తొలగించిన అధికారుల స్థానంలో కొత్తవారు

## ప్యానెల్ జాబితాను పంపించిన సిఎస్ - హైదరాబాద్ సిపి రేసులో సజ్జన్నార్



హైదరాబాద్,అక్టోబర్12 ఈసీ బదిలీ చేసిన పోస్టులకు రాష్ట్ర ప్రభుత్వం ప్యానెల్ పంపింది. ఒక్కో పోస్టుకు ముగ్గురు చొప్పున పేర్లను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి కేంద్ర ఎన్నికల సంఘానికి పంపారు. నలుగురు కలెక్టర్లు, ముగ్గురు సీపీలు, 10 మంది ఎస్పీ పోస్టులకు, రవాణా, ఎక్సైజ్, వాణిజ్య పన్నుల శాఖల కార్యదర్శుల పోస్టులకు, ఎక్సైజ్, వాణిజ్య పన్నుల కమిషనర్ల పోస్టులకు ప్యానెల్ పంపారు. ప్యానెల్ నుంచి ఒక్కొక్కరిని కేంద్ర ఎన్నికల సంఘం ఎంపిక చేయనుంది. వచ్చే నెలలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న ఐదు రాష్ట్రాల్లో కేంద్ర ఎన్నికల కమిషన్ భారీ ఎత్తున సీనియర్ అధికారులను బదిలీ చేసింది. బదిలీ అయిన వారిలో కలెక్టర్లు, పోలీస్ అధికారులు ఉన్నారు. తెలంగాణలో రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, యాదాద్రి భువనగిరి, నిర్మల్ జిల్లాల కలెక్టర్లతో పాటు 13 మంది పోలీసు అధికారులు ఉన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలో ఐఏఎస్, ఐపీఎస్ అధికారులపై కేంద్ర ఎన్నికల సంఘం కొరడా ఝులిపించింది. ఎన్నికల విధుల నిర్వహణలో నిర్లక్ష్యం, పక్షపాత వైఖరితో వ్యవహరిస్తున్నారనే ఆరోపణలతో ఏకంగా 20 మంది ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, నాన్ కేడర్ ఎస్పీలపై బదిలీ వేటు వేసింది. హైదరాబాద్ సీపీ సహా ముగ్గురు పోలీసు కమిషనర్లు, నాలుగు జిల్లాల కలెక్టర్లు, 10 జిల్లాల ఎస్పీలు, కార్యదర్శి, డైరెక్టర్, కమిషనర్లను బదిలీ చేసింది. అంతేకాకుండా వీరిలో 18 మంది ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, నాన్ కేడర్ ఎస్పీలకు శాసనసభ ఎన్నికలకు సంబంధించిన ఎలాంటి బాధ్యతలు అప్పగించకూడదని ఆంక్షలు విధించింది. ఆయా అధికారులు అధికారులు సత్వరమే బాధ్యతల నుంచి తప్పుకోవాలని ఎన్నికల కమిషన్ ఆదేశించింది. ఆ స్థానంలో కొత్తగా వచ్చే వారికి వెంటనే బాధ్యతలు అప్పగించాలని స్పష్టం చేసింది. ఈ మూడు శాఖలకు కొత్త ముఖ్య కార్యదర్శులతోపాటు బదిలీ వేటుపడిన 20 మంది అధికారుల స్థానంలో కొత్త అధికారులను నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. దీంతో నూతన సీపీలు, ఎస్పీల నియామకంపై డీజీపీ అంజనీకుమార్ కసరత్తు ప్రారంభించారు. సీఈసీకి జాబితా పంపేందుకు డీజీపీ సిద్ధమవుతున్నారు. ప్రతి పోస్టుకు ముగ్గురు పేర్లతో జాబితాను ప్రభుత్వం పంపనుంది. ఆ ముగ్గురిలో ఒకరిని ఆయా పోస్టుల్లో ఈసీ ఎంపిక చేయనుంది.హైదరాబాద్ సీపీ రేసులో మహేష్ భగవత్, శికా గోయల్, శివధర్‌రెడ్డి, కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి, నాగిరెడ్డి, సజ్జనార్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. వీరిలో ముగ్గురి పేర్లతో సీఈసీకి ప్రభుత్వం లిస్ట్ పంపనుంది. రాష్ట్ర సర్కార్ పంపిన ముగ్గురి జాబితాలోని పేర్లపై అభ్యంతరాలు ఉంటే ఈసీ తిరస్కరించే అవకాశం ఉంది. మళ్లీ కొత్తగా పేర్లు ప్రతిపాదన చేయాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈసీ ఆదేశించవచ్చు. ఈసీ ౣ÷నైల్ చేసిన తర్వాత ఆయా నియామకాలపై రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాల్సి ఉంటుంది.అక్టోబరు 3 నుంచి 5 వరకు ఎన్నికల కమిషన్ అధికారులు రాష్ట్రంలో పర్యటించారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖలపై సమీక్షించారు. పోలీసుశాఖతో నిర్వహించిన సమావేశంలో కొందరు అధికారుల పనితీరుపై ఈసీ అధికారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇందులో ఎస్పీ స్థాయి అధికారులే ఎక్కువగా ఉన్నారు. ప్రతిపక్ష పార్టీలు కూడా కొందరు పోలీసు అధికారుల పనితీరును విమర్శిస్తూ వారిని మార్చాలని వినతిపత్రం సమర్పించాయి. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినందున అధికారులను మార్చే అధికారం కమిషన్‌కు ఉంటుంది. దీంతో పలువురు ఐఏఎస్, ఐపీఎస్‌లను బదిలీ చేసింది. జిల్లా కలెక్టర్లు, సీపీలు, ఎస్పీలు బదిలీ జాబితాలో ఉన్నారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ హరీష్, మేడ్చల్ కలెక్టర్ అమోయ్ కుమార్, యాదాద్రి జిల్లా కలెక్టర్ కృష్ణారెడ్డి, నిర్మల్ కలెక్టర్ వరుణ్ రెడ్డిని బదిలీ చేసింది. వీరితో పాటు 13 మంది ఎస్పీలు, సీపీలను సైతం ట్రాన్స్‌ఫర్ చేసింది. హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, నిజామాబాద్ సీపీ సత్యనారాయణ, వరంగల్ సీపీ రంగనాథ్‌ను సైతం బదిలీ చేసింది. సంగారెడ్డి ఎస్పీ రమణకుమార్, కామారెడ్డి ఎస్పీ శ్రీనివాసరెడ్డి, జగిత్యాల ఎస్పీ భాస్కర్, మహబూబ్‌నగర్ ఎస్పీ నర్సింహ, నాగర్ కర్నూల్ ఎస్పీ మనోహర్, జోగులాంబ గద్వాల ఎస్పీ సృజనకు స్థానచలనం కలిగింది. నారాయణపేట ఎస్పీ వెంకటేశ్వర్లు, మహబూబాబాద్ ఎస్పీ చంద్రమోహన్, భూపాలపల్లి ఎస్పీ కరుణాకర్, సూర్యాపేట ఎస్పీ రాజేంద్రప్రసాద్ బదిలీకి ఈసీ ఆదేశాలు జారీ చేసింది. ఇటు ఎక్సైజ్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్‌తో పాటు రవాణా శాఖ కార్యదర్శి శ్రీనివాస్‌రాజ్‌ను సైతం ట్రాన్స్‌ఫర్ చేసింది సెంట్రల్ ఎలక్షన్ కమిషన్. ఎక్సైజ్, వాణిజ్య పన్నుల శాఖకు ప్రత్యేక కార్యదర్శులను నియమించాలని ఈసీ ఆదేశాలు జారీ చేసింది. గురువారం సాయంత్రం 5గంటల కల్లా ప్యానల్ పంపాలని ఈసీ ఆదేశించింది.

# కాంగ్రెస్ నాయకుల ఫోన్లపై పోలీసులు నిఘా

## అధికార పార్టీకి అనుకూలంగా డిజపి వ్యవహారం - పోలీసుల తీరుపై మండిపడ్డ రేవంత్ రెడ్డి



హైదరాబాద్,అక్టోబర్12(ఆర్ఎన్ఎ): కాంగ్రెస్ నాయకుల ఫోన్లపై పోలీసులు నిఘా పెట్టారని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. ఎన్నికల వేళ వేగులుగా పనిచేస్తున్నారని మండిపడ్డారు. గురువారం నాడు గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ..‘ కాంగ్రెస్ నేతలను ఇబ్బందులకు గురి చేస్తున్న తెలంగాణ రాష్ట్ర డీజీపీని తొలగించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు. సైబరాబాద్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్నవారిపై నిఘా పెట్టారు. మా కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులు పెడితే ఊరుకునేది లేదని అన్నారు. బీఆర్ఎస్ పార్టీని, తెలంగాణ పోలీసులను హెచ్చరిస్తున్నా.. కాంగ్రెస్‌కు సాయం చేసేవారిని బెదిరిస్తే ఊరుకునేది లేదని అన్నారు. బిడ్డా కేటీఆర్.. గుర్తు పెట్టుకో. నీ అధికారం 45రోజులే.... ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది. అధికారంలోకి వచ్చిన వెంటనే ఇంతకు ఇంత మిత్తితో చెల్లిస్తాం. అరవింద్ కుమార్, జయేష్ రంజన్, సోమేశ్ కుమార్ లాంటి అధికారులు చందాలు ఇవ్వాలని ప్రోత్సహిస్తున్నారు. అధికారులు అధికారుల్లా వ్యవహరించండి... బీఆర్ఎస్ కార్యకర్తల్లా కాదని రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. కేటీఆర్ కాంగ్రెస్ పార్టీకి సాయం చేస్తున్న 75 మంది లిస్టును తయారు చేశారట... ఆ లిస్టును కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌కు ఇచ్చారు. కొంతమందిని కేటీఆరే స్వయంగా బెదిరిస్తున్నారట. కాంగ్రెస్ కార్యకర్తలు 45రోజులు అకుంఠిత దీక్షతో పనిచేస్తే అధికారం మనదే.. డిసెంబర్ 9వ తేదీన ఇందిరమ్మ రాజ్యం ఏర్పడటం ఖాయం. ఎల్బీ స్టేడియంలో ఆరు గ్యారంటీలపై సంతకం పెట్టడం ఖాయం. తెలంగాణను కేసీఆర్ తాగుబోతుల అడ్డాగా మార్చారు. కాంగ్రెస్ ఏం చేసిందంటూ బావ, బామ్మర్దులు నోరు పారేసుకుంటున్నారు. వ్యవసాయానికి ఉచిత కరెంటు, రైతు రుణమాఫీ, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్, ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు వైద్యం అందించింది కాంగ్రెస్ కాదా..? కేటీఆర్.. మీరు అనుభవిస్తున్న ఈ పదవులు కాంగ్రెస్ పార్టీ పెట్టిన బిక్ష.. సోనియమ్మ దయతోనే మీకు మంత్రి పదవులు దక్కాయి. సీఎం కేసీఆర్ తెలంగాణకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తారని సోనియాగాంధీ తొమ్మిదేళ్లు ఎదురుచూశారు. 4కోట్ల ప్రజలను మోసగించినట్లే కేసీఆర్ సోనియాగాంధీ గారిని మోసం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదలకు సంక్షేమ ఫలాలు అందుతాయి. అందుకే సెప్టెంబర్ 17 వ తేదీన సోనియమ్మ ఆరు గ్యారంటీలను ప్రకటించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరతాం. ఎంఐఎం నేత అక్బరుద్దీన్ ఓవైసీ కూడా మోదీ, కిషన్‌రెడ్డి, రాజాసింగ్‌లా మాట్లాడుతున్నారు. నన్ను భాగ్యలక్ష్మి అమ్మవారిపై ప్రమాణం చేయాలంటున్నారు. భాగ్యలక్ష్మి ఆలయానికి వచ్చేందుకు నేను సిద్ధం... మీరు సిద్ధంగా ఉన్నారా‘ అని రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు.

# కారును పోలిన గుర్తులను తొలగించాలి

## ఢిల్లీ హైకోర్టులో బీఆర్ఎస్ పిటిషన్..!




కారును పోలిన గుర్తులను తొలగించేలా ఎన్నికల కమిషన్‌కు ఆదేశాలను జారీ చేయాలని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ ఢిల్లీ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసింది.
ఎన్నికల కమిషన్ ఫ్రీ సింబల్స్ లిస్ట్‌లో ఉన్న రోడ్డు రోలర్‌లాంటి గుర్తులతో బీఆర్ఎస్ పార్టీకి నష్టం కలుగుతుందని పిటిషన్‌లో పేర్కొనగా.. దీనిపై నేడు విచారణకు వచ్చే అవకాశం ఉన్నది.

%దీ=వా్రఖితేఎ% ఎ కారును పోలిన గుర్తులను తొలగించేలా ఎన్నికల కమిషన్‌కు ఆదేశాలను జారీ చేయాలని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ ఢిల్లీ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసింది. ఎన్నికల కమిషన్ ఫ్రీ సింబల్స్ లిస్ట్‌లో ఉన్న రోడ్డు రోలర్‌లాంటి గుర్తులతో బీఆర్ఎస్ పార్టీకి నష్టం కలుగుతుందని పిటిషన్‌లో పేర్కొనగా.. దీనిపై నేడు విచారణకు వచ్చే అవకాశం ఉన్నది. అయితే, బీఆర్ఎస్ ఎన్నికల గుర్తయిన కారును పోలిన గుర్తులను ఏ పార్టీ, అభ్యర్థికి కేటాయించొద్దని ఎన్నికల కమిషన్‌ను బీఆర్ఎస్ కోరుతూ వస్తున్నది. 2011లో రోడ్డు రోలర్‌ను ఎన్నికల కమిషన్ తొలగించింది.

గుర్తును మళ్లీ ఎన్నికల కమిషన్ చేర్చడంతో అభ్యంతరం తెలుపుతున్నది. రోడ్డు రోలర్‌తో పాటు చపాతి రోలర్, సోప్‌డిష్, టెలివిజన్, కుట్టుమిషన్, ఓడ, ఆటోరిక్షా, ట్రక్కు గుర్తులు కారును పోలి ఉండడంతో త్వరలో జరిగే ఎన్నికల్లో ఎవరికీ కేటాయించొందని బీఆర్ఎస్ ఎన్నికల కమిషన్‌కు విజ్ఞప్తి చేసింది. ఆయా గుర్తులతో బీఆర్ఎస్‌కు నష్టం జరుగుతుందని ఈసీ దృష్టికి తీసుకెళ్లింది. ఇటీవల కేంద్రం ఎన్నికల సంఘం రాష్ట్రంలో పర్యటించిన సందర్భంలోనూ కారు గుర్తును పోలిన ఫ్రీ సింబల్స్‌ను తొలగించాలని బీఆర్ఎస్ పార్టీ కోరింది. అయితే, ఇప్పటి వరకు ఎన్నికల సంఘం స్పందించకపోవడంతో పిటిషన్‌ను దాఖలు చేసింది.

# నేటి నుంచి పాఠశాలలకు దసరా సెలవులు

## - 26న విద్యాసంస్థల పునఃప్రారంభం

హైదరాబాద్,అక్టోబర్12 బతుకమ్మ, దసరా పండుగల నేపథ్యంలో రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలకు శుక్రవారం నుంచి సెలవులు ప్రకటించారు. ఈ నెల 26వ తేదీన పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా చివరి రోజు గురువారం ప్రతి పాఠశాల, కళాశాలలో పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహించారు. విద్యార్థినులు సంప్రదాయ దుస్తులు ధరించి, బతుకమ్మలతో తరలివచ్చారు. బతుకమ్మ పాటలకు బొడ్డెమ్మలు ఆడారు అమ్మాయి. ఇక ప్రభుత్వ హాస్టల్స్‌లో ఉంటున్న విద్యార్థులు తమ ఊర్లకు తరలివెళ్లారు. దీంతో ఆర్టీసీ బస్సులు విద్యార్థులతో కిక్కిరిసిపోయాయి.ఇక ఒకటి నుంచి పదో తరగతి విద్యార్థులకు సమ్మెటివ్ అసెస్‌మెంట్పరీక్షలు బుధవారంతో ముగిశాయి. ఆ పరీక్షల ఫలితాలు సెలవుల అనంతరం వెల్లడించనున్నారు. మరోవైపు ఫార్మెటివ్ అసెస్‌మెంట్-1,2 పరీక్షల మార్కులను గురువారం లోపు చైల్డ్ ఇన్ఫోలో నమోదు చేయాలని విద్యాశాఖ ఆదేశించింది. ఇక జూనియర్ కాలేజీలకు ఈ నెల 19 నుంచి 25 వరకు సెలవులిచ్చింది ప్రభుత్వం.

# అధికారుల బదిలీతో కెసిఆర్‌ను దెబ్బతీయలేరు

## - బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దాసోజు శ్రవణ్

హైదరాబాద్,అక్టోబర్12 ఐఏఎస్, ఐపీఎస్ లాంటి పరిపాలన అధికారులను మార్చినంత మాత్రాన తెలంగాణ ప్రజల మనసులను మార్చలేరు.. కేసీఆర్ పట్ల ప్రజాభిమానాన్ని తగ్గించలేరు అని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దాసోజు శ్రవణ్ పేర్కొన్నారు. కేసీఆర్ తెలంగాణ గుండె చప్పుడు అని ఆయన తెలిపారు. ఈ తెలంగాణకు కేసీఆర్ కావాలి.. కేసీఆర్‌కు తెలంగాణ అభివృద్ధి కావాలని చెప్పారు. కేసీఆర్ మూడోసారి తెలంగాణ సీఎం అవుతారని,
దాన్ని ఎవ్వరూ ఆపలేరని దాసోజు శ్రవణ్ స్పష్టం చేశారు. వచ్చే నెలలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న ఐదు రాష్ట్రాల్లో కేంద్ర ఎన్నికల కమిషన్ భారీ ఎత్తున సీనియర్ అధికారులను బదిలీ చేసింది. బదిలీ అయిన వారిలో కలెక్టర్లు, పోలీస్ అధికారులు ఉన్నారు. తెలంగాణలో రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, యాదాద్రి భువనగిరి, నిర్మల్ జిల్లాల కలెక్టర్లతో పాటు 13 మంది పోలీసు అధికారులు ఉన్నారు. ఎన్నికల ముందు ఇలా కొందరిని తొలగించడం పరిపాటి. అయితే ఇలా తొలగించినంత మాత్రాన తమకు ఒరిగిందేమీ లేదని శ్వణ్ అన్నారు.

# అత్తను కాల్చి చంపిన కానిస్టేబుల్..!

## - గుండ్ల సింగారంలో ఘటన..!



కుటుంబ కలహాలతో ఓ కానిస్టేబుల్ అత్తను కాల్చి చంపాడు. గుండ్లసింగారంలో జరిగిన ఘటన.. హన్మకొండ జిల్లాలో సంచలనం సృష్టించింది. మృతురాలిని కమలమ్మగా గుర్తించగా.. నిందితుడిని ప్రసాద్‌గా గుర్తించారు. ప్రసాద్ రామగుండం కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జిల్లా కోటపల్లి పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పని చేస్తున్నాడు. డబ్బుల విషయంలో అత్తా అల్లుడి విషయంలో వివాదం కొనసాగుతున్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే ప్రసాద్ భార్యతో కలిసి గుండ్ల సింగారం గ్రామానికి వచ్చాడు.డబ్బుల విషయంలో మరోసారి మాటామాట పెరగడంతో కోపోద్రిక్తుడైన ప్రసాద్ గన్‌తో కాల్పులు జరిపినట్లు తెలుస్తున్నది. దీంతో కమలమ్మ అక్కడికక్కడే మృత్యువాతపడింది. కాల్పులకు పాల్పడిన కానిస్టేబుల్‌పై కుటుంబ సభ్యులు దాడి చేశారు. కానిస్టేబుల్ ప్రసాద్ తలకు తీవ్ర గాయాలకు కాగా.. ఆసుపత్రికి తరలించారు. వెంటనే అతన్ని వరంగల్ ఎంజీఎంకు తరలించగా.. ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అన్నవరం సత్యనారాయణ స్వామి వారిని దర్శించుకున్న మంత్రి ఎర్రబెల్లి



హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్‌లోని అన్నవరం శ్రీ సత్యనారాయణ స్వామి వారిని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుదర్శించుకున్నారు. గురువారం ఉదయం సతీసమేతంగా అన్నవరం ఆలయానికి చేరుకున్న మంత్రి ఎర్రబెల్లి.. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారిని ఆయల పండింతులు స్వామివారి శేష వస్త్రాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందచేశారు.ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించాలని కోరుకున్నట్లు చెప్పారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం, ప్రజలు సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆ భగవంతుడిని ప్రార్థించినట్లు తెలిపారు. బీఆర్ఎస్ జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.

# అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ నంబర్ వన్: మంత్రి జగదీశ్ రెడ్డి



సూర్యాపేట: అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ నంబర్ వన్ అని మంత్రి జగదీశ్ రెడ్డి అన్నారు. దళితుల ఆర్థికాభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం దేశంలో ఎక్కడా లేదని చెప్పారు. ఏ పార్టీ వల్ల తమ బ్రతుకులు బాగుపడ్డాయో ప్రజలు ఆలోచించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సూర్యాపేట జిల్లా ఆత్మకూర్ మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మంత్రి జగదీశ్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.


# బి ఆర్ ఎస్ పార్టీకి మాజీ గ్రంథాలయ చైర్మన్ కొండల్ రెడ్డి రాజీనామా

● నన్ను నమ్ముకున్న నాయకులను వేధించారు

●పార్టీ బలోపేతం కోసం పనిచేశాం... ఇద్దరు ఎమ్మెల్యేలను గెలిపించాం....

●సొంత పార్టీ వాళ్లను వేధిస్తే ఎట్లా....

●మాజీ గ్రంథాలయ చైర్మన్ కొండల్ రెడ్డి సూటి ప్రశ్న


తేది: 12-10-2023

రాజీనామా పత్రం

శ్రీయుత గౌరవనీయులైన భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ గారికి వ్రాయునది విమనగా,

నేను అనగా సనగారి కొండల్ రెడ్డి, వికారాబాద్ జిల్లా, మాజీ గ్రంథాలయ చైర్మన్ అను నేను. నేడు 12-10-2023 రోజున భారత రాష్ట్ర సమితి పార్టీకి (BRS) రాజీనామా చేస్తున్నాను. ఎందుకనగా నాకు నా వెన్నుండి నడిచే నాయకులకు వ్యక్తిగతంగా చాలా ఇబ్బందులకు గురి చేయడం జరిగింది. గత 2013 నుండి BRS పార్టీకి ఇద్దరు MLA ల గెలుపు కొరకై నా యొక్క పూర్తి సహాయ సహకారాలు అందించి గెలిపించడం జరిగింది నేడు BRS పార్టీ నాయకులు. అని కూడా చూడకుండా తీవ్రమైన ఇబ్బందులకు గురి చేయడం జరిగింది. అందుకు గాను నేడు 12-10-23 రోజున BRS పార్టీకి రాజీనామా చేస్తున్నాను. ఇప్పటి వరకు నాకు సహాయసహకారాలు అందించినందుకు గాను రాష్ట్ర BRS పార్టీ అధ్యక్షులు మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి KCR గారికి మరియు రాష్ట్ర మంత్రివర్యులు KTR గారికి, రాష్ట్ర మరియు జిల్లా నాయకులకు నా యొక్క ధన్యవాదములు.

ఇట్లు
మీ సనగారి కొండల్ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 12 జనవాహిని న్యూస్): బి ఆర్ ఎస్ పార్టీకి దెబ్బ మీద దెబ్బ పడుతుంది. పార్టీలో క్రియాశీలక పాత్ర పోషించిన నాయకులంతా రాజీనామా చేస్తున్నారు. గత వారం రోజులుగా బి ఆర్ ఎస్ ముఖ్య నాయకుల రాజీనామా పర్వం ఊపందుకుంది. అందులో భాగంగానే వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీలో చక్రం తిప్పిన ముఖ్య నాయకుడు జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ కొండల్ రెడ్డి ధరూర్ మండల బి ఆర్ ఎస్ నాయకులు హనుమంత్ రెడ్డి పార్టీకి రాజీనామా చేశారు ఈ విషయమై ఆయన ఒక ప్రకటనలో తెలియజేస్తాను తాను బి ఆర్ ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు రాష్ట్ర బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు కు రాజీనామా లేఖను పంపించారు నా వెన్నంటి ఉంటూ తనను నమ్ముకుని పనిచేస్తున్న బి ఆర్ ఎస్ నాయకులను వేధింపులకు గురి చేశారు 2013 నుంచి అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ కోసం పనిచేసే ఇద్దరు ఎమ్మెల్యేలను గెలిపించుకున్నట్లు తెలియజేశారు తాము ఇంత చేస్తున్న బి ఆర్ ఎస్ నాయకులమని తెలిసి కూడా వేధింపులకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు అందుకని తాను బి ఆర్ ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు రాజీనామా పత్రంలో పేర్కొన్నారు ఇప్పటివరకు బి ఆర్ ఎస్ పార్టీకి పనిచేసి తనని ప్రోత్సహించి సహాయ సహకారాలు అందించిన ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్ర మంత్రి కేటీఆర్ రాష్ట్ర జిల్లా నాయకులకు వారందరికీ ఆయన కృతజ్ఞత తెలియజేశారు

# ఎన్నికల నియమాలు ఉల్లంగిస్తే కఠిన చర్యలు ఎస్సై శంకర్





బొంరస్ పేట్ జనవాహిణి :- ఎన్నికల నియమాలు ఉల్లంగిస్తే కఠిన చర్యలు తప్పవని స్థానిక ఎస్సై శంకర్ అన్నాడు. సోమవారం మధ్యాహ్నం ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ఎన్నికల నియమావళి అమలు లోకి వచ్చింది. ఈ సందర్భంగా మండల పరిధిలోని ఏర్పుమళ్ల గ్రామం లో నిబంధనలకు వ్యతిరేకంగా అక్రమంగా నిల్వ ఉంచిన దాదాపు 25వేల విలువ గల 48 లీటర్ల మద్యం ను తన సిబ్బంది తో కల్సి ఎస్సై సీజ్ చేశాడు.భాద్యులైన ఇద్దరు వ్యక్తుల పై కేసు నమోదు చేశాడు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడు తూ అధికారులకు సహకరించేలా ఎన్నికల నియమాలను ప్రతి ఒక్కరూ విధిగా పాటించాలని, ఉల్లంగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించాడు.

# చదువుకునే విద్యార్థులకు కంటి పరీక్షలు తప్పనిసరి...

● జగనన్న ఆరోగ్య సురక్ష లో విద్యార్థులు కంటి పరీక్షలు చేయించుకోండి...

●ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్..

భీమవరం,జనవాహిని ప్రతినిధి :-చదువుకునే విద్యార్థులలో ఎక్కువ శాతం మంది కి వారికి తెలియకుండానే కంటికి సంబంధించిన ఇబ్బందులు ఉంటాయని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముందుగానే జగనన్న కంటి వైద్య శిబిరాలను నిర్వహించారని ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. గురువారం స్థానిక పిఎస్ఎ మ్ గర్ల్స్ హైస్కూల్లో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. శిబిరానికి వచ్చిన ప్రజలు, విద్యార్థులతో ఆయన మాట్లాడారు. ద
అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి విద్యార్థిలే రేపటి దేశ భవిష్యత్తని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భావించి విద్యార్థుల సంరక్షణకు అన్ని చర్యలు తీసుకున్నారని అన్నారు. ఇంట్లో తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను చదువుపరంగా, అన్ని విధాలుగా పట్టించుకుంటారు గాని, వారిలో ఉన్న కంటి సమస్యలను మాత్రం గుర్తించలేరని, కానీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మాత్రం విద్యార్థుల కంటి సమస్యలను సైతం గుర్తించడం, వాటి నివారణకు చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం వాడ వాడల జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు జరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులు కంటి పరీక్షలు చేయించుకోవాలని ఆయన సూచించారు. ఈ వైద్య శిబిరాలలో అన్ని రకాల వ్యాధులకు పరీక్షలు చేయడంతో పాటుగా అవసరమైతే రోగి ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని వైయస్సార్ ఆరోగ్యశ్రీ ఉన్న కార్పొరేట్ ఆసుపత్రులకు సంబంధిత రోగిని తీసుకువెళ్లి వారికి ఉచితంగా వైద్యం చేయించడానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్ని విధాలుగా చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. మరో ప్రక్క వృద్ధులకు,
అదే మాదిరిగా కంటి వ్యాధితో బాధపడుతున్న వారిని ఈ శిబిరాలలో పరీక్షించి అవసరమైతే వారికి ఉచితంగా ఆపరేషన్ చేయడంతో పాటుగా కళ్ళజోళ్లను కూడా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.మున్సిపల్ కమిషనర్ పై ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి ఆగ్రహం..జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం వద్ద ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఫ్లెక్సీ లేకపోవడంతో



ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్ ఎం శ్యామల పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోసారి ఇలా జరిగితే ప్రభుత్వపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం.శ్యామల, మాజీ ఏఎంసీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, జడ్పిటిసి కాండ్రేగుల నరసింహారావు ,కామన నాగేశ్వరరావు, తోట భోగయ్య, మెంటే బలరాం, షేక్ రబ్బాని ,కోడే యుగంధర్, నల్లం రాంబాబు, చెల్లబోయిన సూర్యప్రకాష్, గాదిరాజు రామరాజు, కట్టా రవి, ములపర్తి స్వామి, గంటా సుందర్‌కుమార్, పాలపర్తి జోనా, ముల్లి నర్సింహమూర్తి, ముత్యాల రామరావు, కోళ్ల బాలకృష్ణ, మాదాసు రంగబాబు, భలే ఏసుబాబు, శేషాద్రి హరిబాబు తదితర నాయకులు పాల్గొన్నారు.

# బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షులు అంజయ్య రాజీనామా....

- పార్టీలో గుర్తింపు లేదని ఆవేదన

-బీఎస్పీ పార్టీలో ప్రత్యేకత లేదు ఇతర పార్టీల

-మాదిరిగానే ద్వంద విధానం కొనసాగింపు....




వికారాబాద్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 12 జనవాహిని న్యూస్): బీఎస్పీ పార్టీ వికారాబాద్ నియోజకవర్గ అధ్యక్షులుపెద్ది అంజయ్య అధ్యక్ష పదవికి పార్టీ సభ్యత్వానికి రాజీనా మా చేశారు ఈ విషయమై ఆయన ఒక ప్రకటనలు తెలియజేశారు బహుజన్ సమాజ్ పార్టీ వికారాబాద్ నియోజకవర్గ అధ్యక్షునిగా కొనసాగుతున్న పెద్ది అంజయ్య ఆ బాధ్యత నుంచి తనకు తాను వైదొలుగుతున్నట్లు తెలిపారు,గతంలో పార్టీ టికెట్ ఆశించిన తాను, పార్టీలో తనకు తగిన ప్రాధాన్యత లేదని అన్నారు, 2015 నుంచి ఇప్పటివరకు పార్టీలో కొనసాగిన తాను కొంత అసహనం వెక్తం చేశారు, మహనీయుల ఆశయాలను బీఎస్పీ మాత్రమే ముందుకు తీసుకెళ్తుందని ఆశించి పార్టీలో చేరానని అన్నారు,కానీ అదికూడా మిగతా పార్టీల మాదిరిగానే ఉందని చెప్పారు, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో రెండు సంవత్సరాలుగా చాలా కార్యక్రమాలు చేశాను కానీ తగిన గుర్తింపులేదని,నిర్మాణంలో కీలకపాత్ర పోషించానని కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటూ ప్రజా సమస్యలపై ఎనలేని పోరాటం చేశానని చెప్పారు,భవిషత్తులో అంబేద్కర్ వాదిగా ప్రజా సమస్యలపై పోరాటం ఆపేది లేదని,మహనీయుల భావజాలాన్ని సమాజంలో విస్తరింపజేసేందుకు అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు,ఇన్ని రోజులు వారి ఆధ్వర్యంలో పని చేసిన నాయకులకు కార్యకర్తలకుధన్యవాదాలుతెలిపారు,నేటితోపార్టీకార్యక్రమాలకు దూరంగా ఉంటానని భవిషత్ కార్యాచరణ త్వరలోనే ప్రకటిస్తాని చెప్పారు.

## తన గ్రామానికి న్యాయం చెయ్యడానికి ఆమరణ నిరాహారదీక్షకు సిద్ధమయ్యారు ఎంపీటీసీ వాకా ఇంద్రాగౌడ్

పెండ్యాల జనవాహిని ప్రతినిధి :- పెండ్యాల గ్రామ ప్రజా సమస్యలపై ఇప్పటి వరకు అలుపెరగని పోరాటాలు చేసి,తన వంతుగా కృషి చేస్తున్న పెండ్యాల ఎంపీటీసీ వాకా ఇంద్రాగౌడ్(జనసేనపార్టీ) తన పోరాటాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడానికి తన దారిని,తన శైలిని మార్చారు.ప్రెసిడెంట్ కి,ప్రభుత్వ అధికారులకు,గ్రామ వైసీపీ నాయకులుకు సమస్య లు చెప్పి చెప్పి గొంతులు పోయాయి,తిరిగి తిరిగి చెప్పులు అరిగాయి తప్ప సమస్యలు సమాధానం దొరకలేదు.తనని గెలిపించిన తన గ్రామానికి న్యాయం చెయ్యడానికి ఆమరణ నిరాహారదీక్షకు సిద్ధమయ్యారు.తన గ్రామం కోసం మన పార్టీ తరుపున ఆమరణ నిరాహారదీక్ష చేస్తున్న వాకా ఇంద్ర గౌడ్ కి మన తరుపున మద్దతు తెలుపుధాం,మనం కూడా ఆ దీక్షలో పాల్గొనదాం.గ్రామ సమస్యల పరిష్కారం కోరుతూ పెండ్యాల గ్రామంలో బుధవారం ఇంద్ర గౌడ్ అమరణ నిరాహారదీక్ష దీక్షకు అనుమతి లేదంటున్న పోలీసులు తగ్గేది లేదంటూ తన ఇంటి వద్దే నిరాహార దీక్ష కొనసాగిస్తున్న ఇంద్రగౌడ్ అమరణ నిరాహారదీక్ష కు మద్దుతు తెలుపుతున్న గ్రామ




ప్రజలు వివిధ రాజకీయ పార్టీ నాయకులు ఆమరణ నిరాహారదీక్ష ఆపకపోతే ఆరోగ్యం పాడవుతుందని అనుచరులు ఆందోళన అధికారులు హామీ ఇస్తేనే అమరణ నిరాహారదీక్ష విరమిస్తానంటున్న ఇంద్రగౌడ్.

# హుస్నాబాద్ లో జరిగే కెసిఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయండి

## - బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి



హుస్నాబాద్ జనవాహిణి స్టాఫ్ రిపోర్టర్ చిట్యాల భానుబాబు :- హుస్నాబాద్ లో అక్టోబర్ 15 జరిగే సీఎం కెసిఆర్ ప్రజా ఆశీర్వాద సభకు జనసమీకరణ సమీక్షా సమావేశం చిగురుమామిడి గ్రామ ఇన్చార్జి ఫ్యాక్స్ చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి అధ్వర్యంలో ఏర్పాటు చేశారు. చిగురుమామిడి గ్రామ శాఖ అధ్యక్షులు ఆకవరం శివప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకుడు కొత్త శ్రీనివాస్ రెడ్డి మామిడి అంజయ్య ఎంపీపీ కొత్త వినిత హాజరు అయ్యారు.హుస్నాబాద్ సీఎం కెసిఆర్ సభ కు చిగురుమామిడి గ్రామ%శీ% నుండి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు. బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు ఒక సైనికుని లాగా పని చేయలని ఇది మన అందరి బాధ్యత అని అన్నారు.హుస్నాబాద్ నియోజకవర్గం లో శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ మళ్ళీ మూడోసారి ఎక్కువ మెజార్టీతో గెలిపించుకోవాలి అని అన్నారు ఈ కార్యక్రమం లో మండల ప్రచార కార్యదర్శి బెజ్జంకి రాంబాబు మైనార్టీ సెల్ అధ్యక్షులు సర్వర్ పాష మహిళ ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి అరుణ సర్పంచ్ బెజ్జంకి లక్ష్మణ్ గ్రామ రైతు కోఆర్డినేటర్ పన్యాల భూపతిరెడ్డి గ్రామ ప్రధాన కార్యదర్శి పొగాకుల శ్రీకాంత్ వార్డ్ మెంబర్స్ పన్యాల నాగిరెడ్డి పెసరి శ్రీనివాస్ శివాంజనేయులు అన్న కొమురయ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై బండి రాజేష్ కి కళాకారుల సన్మానం




హుస్నాబాద్ జనవాహిణి స్టాఫ్ రిపోర్టర్ చిట్యాల భానుబాబు :- తెలంగాణ రంగస్థల సాంస్కృతిక కళాకారుల అసోసియేషన్ మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజకుమార్ ఆధ్వర్యంలో ఇటీవల చిగురుమామిడి పోలీస్ స్టేషన్లో నూతన ఎస్సైగా బాధ్యతలు తీసుకున్న బండి రాజేష్ ని కళాకారుల మండల కమిటీ తరఫున శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానం చేయడం జరిగిందిఎస్సై మాట్లాడుతూ దశాబ్దాల నుండి కళాసేవతో అందరిని ఆలోచింపచేస్తూ అలరించుచున్న కళాకారులు ప్రజలలో అవగాహన మరియు చైతన్యం నింపే కార్యక్రమాలు చేస్తూ ముందుకెళ్లాలని సూచించారుఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రాధారపు సంపత్, ఉపాధ్యక్షుడు ముసాపూరి సంపత్, సంయుక్త కార్యదర్శి కుతాడి కొమరయ్య, సహాయ కార్యదర్శి మల్లం బాలయ్య, చిగురుమామిడి గ్రామ శాఖ అధ్యక్షుడు చొప్పదండి సుధాకర్, కార్యవర్గ సభ్యులు పోలోజు కుమార్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# గృహ నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

## దిశా చైర్మన్ మార్గాని భరత్ రామ్

రాజమండ్రి,జనవాహిని ప్రతినిధి :- పట్టణ ప్రాంతాల్లో గృహ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, ఆ మేరకు లబ్ధిదారులకు అవగాహన కలిగించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ చీఫ్, రాజమండ్రి ఎంపీ, దిశా చైర్మన్ మార్గాని భరత్ రామ్ సూచించారు. కాంట్రాక్టర్ ఉద్దేశ్య పూర్వకంగా ఆలస్యం చేస్తున్నట్లయితే అటువంటి వారిపై కేసులు నమోదు చేయాలని ఎంపీ భరత్ స్పష్టం చేశారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లో జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమావేశం లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అమలుపై ఎంపీ మార్గాని భరత్ రామ్ అధ్యక్షతన , డిప్యూటీ చైర్మన్ జిల్లా కలెక్టర్ కే మాధవీలత, తూర్పు గోదావరి జిల్లా జడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల రావు తదితరుల ఆధ్వర్యంలో నిర్వహించారు. సమావేశంలో వైద్య ఆరోగ్య, వ్యవసాయం, డ్వామా, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ పనులు , జలవనరులుపై , జిల్లా పంచాయతీ, డీఆర్ డీఏ, హౌసింగ్ , ఐసీడీఎస్, విద్యుత్, విద్య, మున్సిపల్, రైల్వే తదితర శాఖల అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మార్గాని భరత్ రామ్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఎన్ పీ ఐ ఇళ్ళ నిర్మాణాలను వేగవంతం చేయాలని ఆదేశించారు. పట్టణ పరిధిలో ఇళ్ళ నిర్మాణాలు వేగవంతం చేయాలని, ఇళ్లను నిర్మించేందుకు ముందుకు వచ్చిన కాంట్రాక్టర్ల ఆ మేరకు నిర్మాణాలు పూర్తి చెయ్యనందున వారిపై కేసులు నమోదు చేయాలని స్పష్టం చేశారు. జిల్లాలో ఎంపీ నిధుల నుండి 15 రక్షిత మంచినీటి పథకాలకు సంబంధించి ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించడం జరుగుతుందని పేర్కొన్నారు.
కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ ఆ మేరకు లబ్ధిదారులచే వ్యక్తిగతంగా సంబంధిత కాంట్రాక్టర్ల పై ఫిర్యాదు చెయ్యలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. 15 వ గ్రాంట్ కు సంబంధించి నిధులను పూర్తి స్థాయిలో వినియోగం చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గేయల్ ఆధ్వర్యంలో సీఎస్ఆర్ నిధుల తో చేపట్టిన పనులలో నగరంలో అభివృద్ధి పనులు చేపట్టాలని ఎంపీ భరత్ రామ్ సూచించారు. నగరంలోనే గేయల్ కార్యాలయం ఉన్నందున ఆ మేరకు సీఎస్ఆర్ నిధులను జిల్లా వెచ్చించాల్సి ఉంటుందని ఎంపీ తెలిపారు. జిల్లాలో మండలం ఒక యూనిట్ గా తీసుకుని అంగన్వాడీ



కేంద్రాల హేతుబద్ధీకరణ ద్వారా క్రమబద్ధీకరణ చెయ్యాలని ఎంపీ సూచించారు. గడప గడపకు మన ప్రభుత్వం కింద వచ్చిన ప్రతిపాదనల మేరకు పనులు పూర్తి చెయ్యాలన్నారు. రెండో దశ 'నాడు నేడు' పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని ఎంపీ భరత్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్ రావు, ఎస్పీ పీ జగదీష్, జాయింట్ కలెక్టర్ ఎన్ తేజ్ భరత్, మున్సిపల్ కమిషనర్ కే దినేష్ కుమార్, సహాయ కలెక్టర్ సీ యశ్వంత్ కుమార్, జెడ్పీ సీఈవో లు ఏ రమణ రెడ్డి, రవికుమార్, ఇతర జిల్లా, దిశా కమిటీ సభ్యులు మండల ఎంపిపి లు, డివిజనల్ అధికారులు, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ విజయ పతాకం ఎగరవేయాలి

- జగనన్నకు గిఫ్ట్ గా ఇవ్వాలి...
- బీసీల, బడుగు బలహీన వర్గాల సత్తా చాటాలి అని పిల్లి సుభాష్ చంద్రబోస్ చందనానాగేశ్వర్ పేర్కొన్నారు
- రాజమండ్రి రూరల్ లో వైసీపీ విజయ పతాకం ఎగరవేయాలి....
- బీసీల, బడుగు బలహీన వర్గాల సత్తా చాటాలి...



రాజమండ్రి జనవాహిని ప్రతినిధి :- సాటిలైట్ సిటీ జక్కంపూడి కళ్యాణ మండపం నందు జరిగిన వైఎస్ఆర్సిపి బీ.సీ నాయకుల సమావేశంలో విశిష్ట అతిథిలు గా రాజ్యసభ సభ్యులు, రీజనల్ కోఆర్డినేటర్ పిల్లి సుభాష్ చంద్రబోస్ పచ్చదనం మరియు సుందరీకరణ కార్పొరేషన్ చైర్మన్ మరియు రాజమండ్రి రూరల్ కో ఆర్డినేటర్ చందననాగేశ్వర్ రాష్ట్ర బీ.సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పాలిక శ్రీను పాల్గొన్నారు.ఈసందర్భంగా చందన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ రాజ్యాన్ని నడిపిస్తున్నారని, మునుపెన్నడూ లేని విధంగా సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా పాలన అందిస్తున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ బీసీ నేతలు, కార్యకర్తలలో ఉత్సాహాన్ని నింపారు. గత 2019 ఎన్నికలలో జగన్ ప్రభంజనం ఏమిటో ప్రత్యర్థి పార్టీలకు వైసీపీ శ్రేణులు రుచి చూపించారని, రానున్న 2024 ఎన్నికలలో మళ్ళా వైసీపీదే విజయం.. ఈ విషయాన్ని అన్ని సర్వేలు ఢంకా భజాయించి మరీ చెబుతున్నాయన్నారు. ఈ సందర్భంగా పిల్లి సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ గత ఎన్నికలలో ఏయే అసెంబ్లీ స్థానాలను వైసీపీ కోల్పోయిందో అక్కడ కూడా వైసీపీ విజయ పతాకం ఎగరవేసి, మన జగనన్నకు గిఫ్ట్ గా అందజేసినప్పుడే పార్టీ శ్రేణుల సత్తా ఏమిటో స్పష్టం అవుతుందన్నారు. గత ఎన్నికలలో రాజమండ్రి రూరల్ నియోజకవర్గంలో వైసీపీ విజయం సాధించలేదని, ఈ మారు ఈ నియోజకవర్గం వైసీపీ భారీ మెజారిటీతో గెలవాలన్నదే జగనన్న లక్ష్యం అని అన్నారు. జగనన్న లక్ష్యాన్ని సార్థకత చేయడమే సుశిక్షితులైన వైసీపీ కార్యకర్తల ముందున్న పని అన్నారు. వర్గ విభేదాలను పక్కనపెట్టి పార్టీ విజయమే ప్రధానంగా భావించి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.రాజమండ్రి రూరల్ నియోజకవర్గానికి పచ్చదనం మరియు సుందరీకరణ కార్పొరేషన్ చైర్మన్ మరియు రాజమండ్రి రూరల్ కో ఆర్డినేటర్ లిచందననాగేశ్వర్ కోఆర్డినేటర్ గా జగన్మోహన్ రెడ్డి నియమించారని, ఆయనే రేపు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి.ఆయనను గెలిపించాల్సిన బాధ్యత బీసీ, బడుగు బలహీన వర్గాల వారందరిపై ఉందన్నారు. పిల్లి సుభాష్ చంద్రబోస్ బీసీల ఐక్యత, సత్తాను చాటేటందుకు చక్కని అవకాశం వచ్చిందని అన్నారు. చరిత్ర సృష్టించేదీ జగనన్నే.. ఆ చరిత్ర తిరగ రాసేదీ జగనన్నే అన్నారు.సీఎం జగనన్నకు బీసీలంటే ఎంతో అభిమానమని అన్నారు. బీసీల సంక్షేమానికి, బీసీలకు చట్ట సభలో అడుగుపెట్టేటందుకు తగిన అవకాశాలు, ప్రోత్సాహం ఇస్తున్నారని అన్నారు.రాజమండ్రి రూరల్ కో ఆర్డినేటర్ చందననాగేశ్వర్ విజయానికి ప్రతీ ఒక్కరూ కష్టించి పనిచేయాలని రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాస్ చంద్రబోస్ కోరారు. ఈ కార్యక్రమానికి పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాస్ చంద్రబోస్. పచ్చదనం మరియు సుందరీకరణ కార్పొరేషన్ చైర్మన్ మరియు రాజమండ్రి రూరల్ కో ఆర్డినేటర్ చందననాగేశ్వర్ రాష్ట్ర బీ.సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పాలిక శ్రీను. మరియు బిసి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే జి. శ్రీనివాస్ నాయుడు



పెరవలి జనవాహిని ప్రతినిధి :- పెరవలి మండలం అన్నవరప్పాడు గ్రామం నందు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న నిడదవోలు నియోజకవర్గ శాసనసభ్యులు జి. శ్రీనివాస్ నాయుడు పెరవలి మండలం అన్నవరప్పాడు గ్రామం"గడప - గడపకు మన ప్రభుత్వం" అందిస్తున్న సంక్షేమ పథకాలను అధికారుల సమక్షంలో ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని తెలుసుకోవడమే కాకుండా వారి అవసరాలను గుర్తించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే జి.శ్రీనివాస్ నాయుడు ఈ సందర్భంగా తెలిపారు.పెరవలి మండలం అన్నవరప్పాడు గ్రామం నందు ఎమ్మెల్యే జి.శ్రీనివాస్నాయుడు గడపగడపకూ తిరుగుతూ. వృద్ధులు, అక్కాచెల్లెమ్మలు, యువతతో మాట్లాడారు. అన్నా.. రైతు భరోసా సాయం అందిందా.. అవ్వా, తాత పింఛన్ వస్తోందా.. ఆరోగ్యం బాగుందా.. అక్కా వైఎస్సార్ ఆసరా.. చేయూత.. అమ్మ ఒడి డబ్బులు పడ్డాయా అంటూ అప్యాయంగా పలకరించారు. ప్రజలను సమస్యలను తెలుసుకుని వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ప్రతి ఇంటిలోనూ నవరత్నాల ద్వారా లబ్ధి పొందుతున్నట్లు ప్రజలు ఎమ్మెల్యే , దృష్టికి తీసుకువచ్చారు. లబ్ధిదారులతో మాట్లాడుతూ గత ప్రభుత్వానికి ఇప్పుడు జగనన్న ప్రభుత్వానికి తేడా వివరిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికి కులం,మతం, పార్టీలకు అతీతంగా పథకాలు అందిస్తున్న ప్రభుత్వం దేశంలో ఎక్కడ లేదని ఎమ్మెల్యే , తెలియజేశారు

## వైయస్ఆర్ జగనన్న కాలనీ ప్రారంభోత్సవంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన రుడా చైర్పర్సన్ మేడపాటి షర్మిళ



కాకినాడ జనవాహిని ప్రతినిధి :- కాకినాడ జిల్లా సామర్లకోట లో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన రుడా చైర్పర్సన్ మేడపాటి షర్మిళ రెడ్డి కాకినాడ జిల్లా సామర్లకోట్లలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని రుడా చైర్పర్సన్ మేడపాటి షర్మిళ రెడ్డి హెలిప్యాడ్ దగ్గర మర్యాదపూర్వకంగా కలిసిన అనంతరం వైయస్ఆర్ జగనన్న కాలనీ ప్రారంభోత్సవంలో అలాగే బహిరంగ సభలో పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చిగురు మామిడి లో కామన్ క్యాన్సర్ పై అవగాహన మండల వైద్యాధికారి డా. ధర్మ నాయక్





హుస్నాబాద్ జనవాహిణి స్టాఫ్ రిపోర్టర్ చిట్యాల భానుబాబు :- ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చిగురుమామిడి లో కామన్ క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి డా. రమాదేవి, ఎంబీబీఎస్, జనరల్ మెడిసిన్ గారు మాట్లాడుతూ కామన్ గా ప్రజలకు నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ వస్తున్నాయని,చాలా మంది ప్రజలు చివరి దశలో హాస్పటల్ కి వస్తున్నారని, క్యాన్సర్ నీ ప్రథమ దశలో గుర్తించినట్లయితే,వారి జీవిత కాలంను పొడిగించిన వారమవుతమని తెలిపారు.మనిషి జీవితంలో తన అలవాట్లు అనగా మద్యపానం,ధూమపానం, తంబాకు,గుట్కా, జర్ధా, జంక్ ఫుడ్స్ మరియు శారీరక శ్రమ లేకపోవడం మొదలగు వాటి వల్ల క్యాన్సర్ వస్తుందని అన్నారు.కామన్ క్యాన్సర్ లక్షణాలు,వాటిని ఎలా గుర్తు పట్టాలి, ఏ ఏ పరీక్షలు చేయించాలి, హాస్పటల్ కి ఎప్పుడు సంప్రదించలో కూలంకుషంగా వివరించారు.కార్యక్రమం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్క్రీనింగ్ పరీక్షలు అందుబాటులో ఉన్నాయని, మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినయోగం చేసు కోవాలని మండల వైద్యాధికారి డా.ధర్మ నాయక్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో వైద్యుల డా.సందీప్ రెడ్డి, డా.కార్తిక్, డా.లక్ష్మి ప్రసన్న, డా.మాధురి, డా.నిర్మల, సూపర్వైజర్లు హాజిబబా, చంద్రకళ,హేమలత, లు, ఆశ కార్యకర్తలు.సిబ్బంది పాల్గొన్నారు.

## నారా భువనేశ్వరి ని కలిసి సంఘీభావంతెలియజేసిన కుందుల వీర వెంకట సత్యనారాయణ



తూర్పుగోదావరి,రాజమహేంద్రవరం అక్టోబర్,12 జనవాహిని ప్రతినిధి :-నిడదవోలు నియోజకవర్గం టిడిపి నాయకులు కుందుల వీర వెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో నిడదవోలు నియోజ కవర్గం నుండి భారీ ఎత్తున మహిళలు రాజమహేంద్రవరంలో నారా భువనేశ్వరి ని కలిసి సంఘీభావం తెలియజేయడం జరిగింది. నియోజకవర్గంలో కుందుల వీర వెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో చేపడుతున్న శాంతియుత కార్యక్రమాలను మహిళల ందరూ నారా భువనేశ్వరి కి వివరించారు.చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు కు వ్యతిరేకంగా ఈ శాంతియుత పోరాటం కొనసాగిస్తామని, మీ వెంటే మేమంతా అని తెలియజేశారు.

## జనసేన ఎంపీటీసీ వాకా శ్రీను ఆమరణ నిరాహార దీక్షకు మద్దతు తెలిపిన దుల వీర వెంకట సత్యనారాయణ



పెండ్యాల జనవాహిని ప్రతినిధి :- . గో. జిల్లా నిడదవోలు నియోజకవర్గం పెండ్యాల గ్రామ జనసేన ఎంపీటీసీ వాకా శ్రీను (ఇంద్ర గౌడ్) పెండ్యాల గ్రామ సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఆమరణ నిరాహార దీక్షకు మద్దతు తెలిపిన నిడదవోలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు కుందుల వీర వెంకట సత్యనారాయణ మరియు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు.

## జల్ జీవన్ మిషన్ పథకంలో భాగంగా రూ.60.20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించు ఓవర్ హెడ్ సర్వీస్ రిజర్వాయిర్ ట్యాంకు, పైపులైన్లు మరియు త్రాగునీటి కుళాయిలు ఏర్పాటుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జి. శ్రీనివాస్ నాయుడు



నిడదవోలు జనవాహిని ప్రతినిధి :- నిడదవోలు మండలం పందలపర్రు గ్రామంలో జల్ జీవన్ మిషన్ పథకంలో భాగంగా రూ.60.20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించు ఓవర్ హెడ్ సర్వీస్ రిజర్వాయిర్ ( ఓ హెచ్ ఎస్ ఆర్ ) ట్యాంకు, పైపులైన్లు మరియు త్రాగునీటి కుళాయిలు ఏర్పాటుకు శంకుస్థాపన చేసిన నిడదవోలు నియోజకవర్గ శాసనసభ్యులు జి. శ్రీనివాస్ నాయుడు ఎమ్మెల్యే తో పాటు గ్రామ సర్పంచ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,నిడదవోలు మండలం అధ్యక్షులు, నిడదవోలు మండలం జెడ్పీటీసీ,ఎంపిపి,జిల్లా సమైక్య అధ్యక్షురాలు, గ్రామ వైఎస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు, మరియు సచివాలయం కన్వీనర్లు, గ్రామ సొసైటి అధ్యక్షులు, నిడదవోలు మండలం గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు, సొసైటి అధ్యక్షులు, మండల,గ్రామ వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా లో మత్స్య రైతులను ప్రోత్సహించే విధంగా 62 మైనర్ ఇరిగేషన్ చెరువులలో 4.255 లక్షల చేప పిల్లలు విడుదల చేసాం..

- ఉచితముగా స్టాక్ చేసిన చేప పిల్లల వల్ల 10,257 మంది మత్స్యకారులకు లబ్ది చేకూర్చుతున్నాం.

- రాష్ట్ర హెూం మంత్రి డా. తానేటి వనిత

-జిల్లా కలెక్టరు డా. కె.మాధవీలత



తాళ్లపూడి జనవాహిని ప్రతినిధి :- జిల్లాలో మత్స్య రైతులను ప్రోత్సహించే విధంగా 62 మైనర్ ఇరిగేషన్ చెరువులలో 4.255 లక్షల చేప పిల్లలు విడుదల చేయడం ద్వారా వాటి ఉత్పత్తిని మత్స్యకారులకు అందుబాటులోకి తీసుకు రావడం జరుగుతుందని రాష్ట్ర హెూం మంత్రి డా. తానేటి వనిత, జిల్లా కలెక్టరు డా. కె.మాధవీలత లు పేర్కొన్నారు. బుధవారం తాళ్ళపూడి మండలం గజ్జరం గ్రామములో గల కొత్త చెరువులో రాష్ట్ర హెూం మంత్రి డా. తానేటి వనిత, జిల్లా కలెక్టరు డా. కె.మాధవీలత అధికారులతో కలసి చేప పిల్లలను విడుదలచేసారు.ఈ సందర్బంగా ఈ హెూంమంత్రి డా. తానేటి వనిత మాట్లాడుతూ మత్స్య కారులకు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వై.యస్.జగన్మోహన్ రెడ్డి మత్స్యకార భరోసా వంటి పథకాలు ద్వారా ఆర్థిక చేయూతను అందిస్తున్నారన్నారు. మత్స్యకారుల జీవనోపాధి మెరుగు పరుచుటకు ప్రభుత్వము ఉచితముగా స్టాక్ చేసిన చేప పిల్లల వల్ల 10,257 మంది మత్స్యకారులకు లబ్ది చేకూరుతున్నదనీ పేర్కొన్నారు. పేద మత్స్య సహకార సంఘముల సభ్యుల జీవనోపాధి మెరుగు పరుచుటకు అదనపు ఆదాయము సమకూర్చుటకు ప్రభుత్వము ఉచితముగా చేప పిల్లల స్టాకింగ్ కార్యక్రమము నిర్వహించడం జరిగిందన్నారు. అందులో భాగంగా జిల్లాలో మొత్తం 6 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 62 మైనర్ ఇరిగేషన్ చెరువులలో చేప పిల్లల విడుదల కార్యక్రమము మత్స్య శాఖ ద్వారా చేపట్టామన్నారు.జిల్లా కలెక్టర్, డా. కె. మాధవీలత చేప పిల్లలను విడుదల చేస్తూ, ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమము వలన గ్రామీణ ప్రాంతాల ప్రజలు మంచి ప్రోటీన్ ఆహారము అందుబాటులోకి వస్తుందనీ పేర్కొన్నారు. అలాగే మత్స్య కారులందరూ సహకార సంఘముల ద్వారా సమిష్టిగా చెరువులలో చేపలు పెంచుకొనుట వల్ల వారి ఆర్థిక సుస్థిరత సాధ్యం అవుతుందనీ సహకార సంఘముల నిభందనల ప్రకారం దళారుల ప్రమేయం లేకుండా మత్స్యకారుల చేపల పట్టుబడి మరియు అమ్మకం చేపట్టుట ద్వారా అదనపు ఆదాయము పొందుటకు అవకాశము కలదనీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమములో జిల్లా మత్స్య శాఖ అధికారి వి.కృష్ణా రావు, మత్స్య శాఖ సహాయ సంచాలకులు షేక్.దిల్షాద్, మరియు మత్స్య శాఖ సహాయ తనిఖీ అధికారి పి.కృష్ణవేణి, గ్రామ సర్పంచ్ రాంబాబు, సొసైటీ ప్రసిడెంట్ శ్రీనివాసు మరియు సొసైటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కు ఝలక్ ఇచ్చిన సర్పంచులు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రేవంత్ రెడ్డి

తెలంగాణతెలంగాణరాజకీయం బిఆర్ఎస్ కు ఝలక్ ఇచ్చిన సర్పంచులు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రేవంత్ రెడ్డి



జనవాహిణి తాండూరు :- రాజకీయాలంటేనే ఎవరు ఎప్పుడు ఏ పార్టీలో ఉంటారో తెలియని పరిస్థితి. ఒక పార్టీలో నుంచి మరో పార్టీలోకి జంప్ చేయడం షరా మామూలే అయ్యింది. ఈరోజు ఒక పార్టీలో ఉన్న నాయకుడు తెల్లారేసరికి మరో పార్టీలోకి చేరుతున్నాడు. దీనిలో భాగంగానే పలువురు బిఆర్ఎస్ పార్టీ మద్దతుదారులైన సర్పంచులు ఆ పార్టీకి ఝలక్ ఇచ్చారు. గురువారం గాంధీభవన్లో కాంగ్రెస్ నేత మనోహర్ రెడ్డి నేతృత్వంలో తాండూరు మండలానికి చెందిన చంద్రవంచ సర్పంచ్ శ్రీదేవి భర్త విజయ్ కుమార్, గుంత బాసుపల్లి సర్పంచ్ జగదీష్, వీరారెడ్డిపల్లి సర్పంచ్ అనూష భర్త శ్రీనివాస్, గుండ్లమడుగు తాండ సర్పంచ్ దశరథ్ లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. దీంతో తాండూరులో రాజకీయాలు హాట్ హాట్ గా మారుతున్నాయని జనాలు చర్చించుకుంటున్నారు.

# మహిళల ఆర్థికాభివృద్దే లక్ష్యంగా జగనన్న పాల వెల్లువ

**రూ.15.74 లక్షలతో నిర్మించిన జగనన్న పాల వెల్లువ శీతలీకరణ కేంద్రాన్ని(బియంసీయు) భవనాన్ని ప్రారంభించిన మంత్రి తానేటి వనిత, కలెక్టరు మాధవీలత**



కొవ్వూరు జనవాహిని ప్రతినిధి :- సహకార డెయిరీ రంగాన్ని బలో పేతం చేసేందుకు జగనన్న పాలవెల్లువ ఎంతో దోహదపడుతుందని రాష్ట్ర హోం శాఖ మంత్రి డా. తానేటి వనిత పేర్కొన్నారు. గురువారం కొవ్వూరు మండలం కాపవరం గ్రామంలో నూతనంగా నిర్మించిన వైఎస్సార్ జగనన్న కాలనీలో నవరత్నాలు - పేదలందరికీ ఇళ్లు "గృహోత్సవాలు"ల్లో భాగంగా నిర్వహించిన కార్యక్రమానికి విచ్చేసి హోంమంత్రి డా.తానేటి వనిత, జిల్లా కలెక్టరు డా. మాధవీలత, జేసీ తేజ్ భరత్ లతో కలసి నూతనంగా రూ.15.74 లక్షల రూపాయలతో నిర్మించిన జగనన్న పాల వెల్లువ శీతలీకరణ కేంద్రాన్ని(బియంసీయు) భవనాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ మహిళ పాడి రైతుల ప్రయోజనం కోసం చేపట్టిన సహకార డెయిరీ రంగం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. జగనన్న పాలవెల్లువ వలన మహిళ పాడి రైతులకు మేలు జరుగుతుందన్నారు. గ్రామాల్లో పాడి రైతులకు మేలు చేసే సహకార సంస్థ తిరిగి బలోపేతం చేసేందుకు జగనన్న పాలవెల్లువ దోహదపడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేయూత పథకం కింద 18 నుంచి 45 ఏళ్ళ వయస్సు కలిగిన మహిళలకు ఏటా రూ.18750 చొప్పున గత నాలుగేళ్లలో రూ.75 వేలు నేరుగా నగదు బదలీ పథకం కింద వారి బ్యాంకు ఖాతాలకు జమ చేయడం జరిగిందన్నారు. ఆ మొత్తం పశు సంపద అభివృద్ధి కోసం సద్వినియోగం చేసుకోవాలన్నారు. నేడు నూతనంగా రూ.15.74 లక్షల రూపాయలతో నూతనంగా జగనన్న పాల వెల్లువ శీతలీకరణ కేంద్రాన్ని(బియంసీయు) భవనాన్ని ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని మంత్రి పేర్కొన్నారు. జిల్లా కలెక్టరు డా. కే.మాధవీలత మాట్లాడుతూ జిల్లాలోని ప్రతీ గ్రామం లో పాల సేకరణ కోసం మహిళా సహకార సంఘాలు ఏర్పాటు చేసామని అన్నారు. జిల్లాలో పశు సంపద ద్వారా జీవనోపాధి పై ఆధారపడిన కుటుంబ నేపథ్యం ఉన్న వారు ఉన్నారన్నారు. జగనన్న పాల వెల్లువ ద్వారా పశు సంపద కలిగిన కుటుంబాలను ప్రోత్సహించడం జరుగు తున్నట్లు పేర్కొన్నారు. జగనన్న పాల వెల్లువ ద్వారా పాల సేకరణ చేపడుతున్న అమూల్ కేంద్రాలకు పాలను అందచేసి ఆర్థికంగా బలోపేతం కావాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టరు ఎన్. తేజ్ భరత్, ఆర్డీవో ఎస్. మల్లిబాబు, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. మాధవరావు, జెడ్పీ వైస్ చైర్ పర్సన్ పోసిన శ్రీలేఖ,మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గంధ్రోతు అంజలీ దేవి, డ్వా పీడీ పి. జగదాంబ, డీఎల్డీవో వి. శాంతామణి, పశు సంవర్ధకశాఖ ఉప సంచాలకులు, స్థానిక నాయుకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం కీలక నిర్ణయం.. జైశంకర్? భద్రత పెంపు.. కారణమదేనా?

కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్? భద్రతను %% కేటగిరీ నుంచి %% కేటగిరీకి పెంచింది. ఈ విషయాన్ని అధికార వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం జైశంకర్?కు భద్రత కల్పిస్తున్న దిల్లీ పోలీసుల బాధ్యతలను సెంట్రల్? రిజర్వ్? పోలీస్ ఫోర్స్?- %జ్రాఖీ% తీసుకోవాలని హోం మంత్రిత్వ శాఖ కోరినట్లు చెప్పాయి. ఇంటెలిజెన్స్ నివేదిక ఆధారంగా కేంద్ర హోంశాఖ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. జెడ్ కేటగిరీ కింద 14-15 మంది సీఆర్?పీఎఫ్? కమాండోలు.. షిఫ్ట్?లు వారీగా 24 గంటల పాటు జైశంకర్‌కు భద్రత కల్పిస్తారు. ప్రస్తుతం సీఆర్?పీఎఫ్?? కమాండోలు.. దేశంలోని 176 మందికి రక్షణ కల్పిస్తున్నారు. వారిలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్?షా, కాంగ్రెస్? అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్? గాంధీ, ప్రియాంక గాంధీతోపాటు అనేక మంది ప్రముఖులు ఉన్నారు.

జైశంకర్? సమీక్షా సమావేశం

%×ంతీఘవశ్రీ రాజూవతీఖ్ఆశీఅ ాయిఖఎ% : మరోవైపు, ఇజ్రాయెల్?లో చిక్కుకున్న భారతీయులను స్వదేశానికి



తరలించేందుకుగాను విదేశాంగ మంత్రి ఎస్? జైశంకర్? ఆపరేషన్ అజయ్?ను ప్రారంభిస్తున్నట్లు ఎక్స్? వేదికగా బుధవారం ప్రకటించారు. ఈ ఆపరేషన్ సన్నద్ధతపై జైశంకర్ గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలోనే 230 మంది ప్రయాణికులతో కూడిన మొదటి ప్రత్యేక విమానం గురువారం రాత్రి ఇజ్రాయెల్‌లోని బెన్ గురియన్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి భారత్‌కు బయల్దేరనున్నట్లు సమాచారంఆపరేషన్ అజయ్‌లో భాగంగా భారతీయుల ప్రయాణ ఖర్చులను కేంద్రమే భరించనుంది. ఇజ్రాయెల్ నుంచి రాకపోకలు సాగించే విమానాలను ఇటీవల ఎయిర్ ఇండియా రద్దు చేసిన విషయం తెలిసిందే. ఆ విమానాల్లో భారత్‌కు రావాల్సిన వారినీ తరలించనున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి.ఇదిలా ఉండగా.. ఇజ్రాయెల్, పాలస్తీనాల్లో ఉన్న భారతీయుల కోసం కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే అత్యవసర సహాయక కేంద్రాలను (హెల్ప్‌లైన్) దిల్లీ, టెల్ అవీవ్, రమల్లాల్లో ఏర్పాటు చేసింది. భారతీయ

పౌరులు స్వదేశానికి తిరిగి వచ్చేందుకు సాయం చేయడానికి విదేశాంగశాఖ బృందం సిద్ధంగా ఉందని అధికార ప్రతినిధి అరిందమ్ బాగ్చీ వెల్లడించారు.భారత రాయబార కార్యాలయం ప్రకారం.. ఇజ్రాయెల్‌లో దాదాపు 18

వేలమంది భారతీయులు ఉన్నారు. వారిలో దాదాపు 14 వేల మంది కేర్‌టేకర్లే. వీరితోపాటు విద్యార్థులు, ఐటీ ఉద్యోగులు, వజ్రాల వ్యాపారులు తదితరులున్నారు. ప్రస్తుతం వారిని సంప్రదించేందుకు ఇజ్రాయెల్‌లోని భారత ఎంబసీ విస్తృత కార్యాచరణ చేపడుతోంది.

# చరిత్ర సృష్టించిన సీఎం జగన్

**- విశ్వకర్మలా..ఊళ్ళకు ఊళ్ళనే నిర్మిస్తున్నారు**

**- సీఎం జగన్ కు స్వాగతం పలికిన ఎంపీ భరత్**

రాజమండ్రి, అక్టోబరు 12 జనవాహిని ప్రతినిధి :- పేదలకు సొంతింటి కలను నెరవేర్చాలనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంకల్ప బలం.. ఏకంగా ఊళ్ళకు ఊళ్ళే రూపు దాలుస్తున్నాయని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ చీఫ్, రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ రామ్ ఆనందం వ్యక్తం చేశారు. గురువారం సామర్లకోటలో దివంగత వైఎస్సార్ విగ్రహావిష్కరణ, గృహప్రవేశాల కార్యక్రమాలలో సీఎం జగన్మోహన్ రెడ్డితో పాటు ఎంపీ భరత్ పాల్గొన్నారు. అంతకు ముందు సామర్లకోట వచ్చిన సీఎం జగన్ కు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ నవరత్నాలు పేదలందరికీ ఇళ్ళు పథకం కింద రాష్ట్ర వ్యాప్తంగా 7.43 లక్షల పూర్తయిన ఇళ్ళను పేదలకు అందజేసి సీఎం జగన్ చరిత్ర సృష్టించారన్నారు. ఈ రోజు ఆ పేదలంతా వారి సొంతిళ్ళల్లోకి గృహ ప్రవేశం అవుతున్న శుభ సందర్భంలో సాక్షాత్తూ సీఎం జగనన్న స్వయంగా హాజరు కావడం ఒక రికార్డే అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన ఈ ఏడున్నర దశాబ్దాల కాలంలో ఏ సీఎం కూడా పేదవాడింటికి వెళ్ళడమో, వారి గృహప్రవేశ కార్యక్రమానికి వెళ్ళడమో లేదన్నారు. కానీ రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత సీఎం జగనన్న పేదల పక్షపాతిగా, వారి సంక్షేమం, వారి కష్ట సుఖాలలో పెద్దన్న పాత్ర పోషిస్తున్నారన్నారు. అందుకే పేదల గుండెల్లో తండ్రి దివంగత వైఎస్సార్ కు మాదిరిగా ఆయన తనయుడు జగనన్న చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు. రాష్ట్రంలో 31 లక్షల కుటుంబాలకు అంటే రాష్ట్ర జనాభాలో 20 శాతానికి పైగా ఉన్న ఇళ్ళు లేని నిరుపేదల ముఖాలలో చిరునవ్వులు చూడాలన్న సీఎం జగనన్న సంకల్పం నెరవేరిందన్నారు. రాష్ట్రంలో ఏకంగా 17 వేల వైఎస్సార్ జగనన్న కాలనీలో ఉద్భవిస్తున్నాయంటే..కొన్ని వందల ఊళ్ళు కొత్తగా పుట్టుకొస్తున్నట్లేనని అన్నారు. అందుకే ఆనాడు విశ్వకర్మ..నేడు సీఎం జగనన్న అపర విశ్వకర్మ



అయ్యారన్నారు. రాష్ట్రంలో ఇంకా కొన్ని లక్షల ఇళ్ళు నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయని ఎంపీ భరత్ చెప్పారు. పేదల సొంతింటి కల నెరవేర్చాలనే ఆలోచన గతంలో టీడీపీ ప్రభుత్వం ఏ కోశాన్నా చేయలేదన్నారు.

ఒక్కో ఇంటికి అన్నీ కలిపి రూ.2.75 లక్షలు ఖర్చవుతోందంటే..సీఎం జగనన్న దేనికీ వెరవకుండా ఒక మహా యజ్ఞం మాదిరిగా చేస్తున్న ఈ బృహత్తర కార్యక్రమం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని ఎంపీ భరత్ అన్నారు.

# కాంగ్రెస్ లో భారీగా చేరికలు



జనవాహిణి తాండూరు :- బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి వలసలు ప్రారంభమయ్యాయి. తాండూర్ పట్టణ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ సునీత సంపత్ తాజాగా గురువారం కాంగ్రెస్ నేత బయ్యని మహిపాల్ రెడ్డి నేతృత్వంలో పార్టీలో చేరారు. గాంధీభవన్లో పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆమెకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. మొదటి నుండి కాంగ్రెస్ పార్టీలో ఉన్న సునీతసంపత్, ఆమె భర్త, ప్రముఖ వైద్యులు డాక్టర్

సంపత్ కుమార్ ప్రస్తుత ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ తరపున గెలవడంలో ఎంతో కృషి చేశారు. అనంతరం ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీలో చేరడంతో డాక్టర్ సంపత్ కుమార్ ఆయన వెంట వెళ్లారు. అయితే గత కొంతకాలంగా బిఆర్ఎస్ పార్టీకి దూరంగా ఉంటూ వస్తున్న సంపత్ కుమార్ ఇటీవలే ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాగా గురువారం ఆయన సతీమణి మున్సిపల్ మాజీ చైర్పర్సన్ సునీత సంపత్ సైతం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆమెతోపాటు డిసిసిబి మాజీ చైర్మన్, ప్రస్తుత బిజెపి నాయకులు లక్ష్మారెడ్డి తనయుడు మహిపాల్ రెడ్డి సైతం బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు..

# బిజెపి నుంచి బిఆర్ఎస్ లో చేరిన మహిళలు



జనవాహిణి (తాండూరు) :- తాండూరు పట్టణానికి చెందిన పలువురు బిజెపి పార్టీకి చెందిన మహిళలు గురువారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బషీరాబాద్ మండలం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నూరొద్దీన్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్

అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై అనేకమంది ఇతర పార్టీల నుంచి బిఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నారన్నారు. పార్టీలో చేరిన అందరికీ పార్టీ తరపున సముచిత న్యాయం దక్కుతుందని ఆయన అన్నారు. రాబోయే ఎన్నికల్లో తాండూరు గడ్డపై బిఆర్ఎస్ జెండా ఎగిరేసి తీరుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తాండూరు పట్టణం 15వ వార్డుకు చెందిన మహిళలు సుజాత మాధవి, చిన్నమ్మ లతోపాటు మధు, సంపత్ బిఆర్ఎస్ పార్టీ లో చేరారు.

# బషీరాబాద్ పోలీస్ వారి హెచ్చరిక



జనవాహిని న్యూస్ బషీరాబాద్ ప్రతినిధి :- ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వాట్సఅప్ ట్విట్టర్ సోషల్ మీడియా ఫేస్ బుక్ గ్రూపులలో ఉన్న వ్యక్తులు పార్టీలను పార్టీ పేరుతో వ్యక్తులను దూషించే విధంగా మాట్లాడిన కించపరిచిన అవమాన పరిచే విధంగా వార్తలు కాని పోస్టులు కాని వీడియోస్ కాని

పెట్టిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.గ్రూప్ అడ్మిన్ లు అందరూ మీ గ్రూప్లలోని సభ్యులకు తెలుపగలరు పైన పేర్కొన్న విధంగా ఎవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడే అవకాశం ఉందని తెలిస్తే వారిని గ్రూప్ నుండి తొలగించాలని సూచించారు లేనిచో వాళ్ళు చేసే చర్యలకు గ్రూప్ అడ్మిన్ బాధ్యత వహించాల్సి ఉంటుందని ఎస్ ఐ వేణు గోపాల్ గౌడ్ తెలిపారు.

# తొలగించిన అధికారుల స్థానంలో కొత్తవారు

హైదరాబాద్,అక్టోబర్12: ఈసీ బదిలీ చేసిన పోస్టులకు రాష్ట్ర ప్రభుత్వం ప్యానెల్ పంపింది. ఒక్కో పోస్టుకు ముగ్గురు చొప్పున పేర్లను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి కేంద్ర ఎన్నికల సంఘానికి పంపారు.నలుగురు కలెక్టర్లు, ముగ్గురు సీపీలు, 10 మంది ఎస్పీ పోస్టులకు, రవాణా, ఎక్సైజ్, వాణిజ్య పన్నుల శాఖల కార్యదర్శుల పోస్టులకు, ఎక్సైజ్, వాణిజ్య పన్నుల కమిషనర్ల పోస్టులకు ప్యానెల్ పంపారు. ప్యానెల్ నుంచి ఒక్కొక్కరిని కేంద్ర ఎన్నికల సంఘం ఎంపిక చేయనుంది. వచ్చే నెలలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న ఐదు రాష్ట్రాల్లో కేంద్ర ఎన్నికల కమిషన్ భారీ ఎత్తున సీనియర్ అధికారులను బదిలీ చేసింది. బదిలీ అయిన వారిలో కలెక్టర్లు, పోలీస్ అధికారులు ఉన్నారు. తెలంగాణలో రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, యాదాద్రి భువనగిరి, నిర్మల్ జిల్లాల కలెక్టర్లతో పాటు 13 మంది పోలీసు అధికారులు ఉన్నారు.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలో ఐఏఎస్, ఐపీఎస్ అధికారులపై కేంద్ర ఎన్నికల సంఘం కొరడా ఝులిపించింది. ఎన్నికల విధుల నిర్వహణలో నిర్లక్ష్యం, పక్షపాత వైఖరితో వ్యవహరిస్తున్నారనే ఆరోపణలతో ఏకంగా 20 మంది ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, నాన్ కేడర్ ఎస్పీలపై బదిలీ వేటు వేసింది. హైదరాబాద్ సీపీ సహా ముగ్గురు పోలీసు కమిషనర్లు, నాలుగు జిల్లాల కలెక్టర్లు, 10 జిల్లాల ఎస్పీలు, కార్యదర్శి, డైరెక్టర్, కమిషనర్లను బదిలీ చేసింది. అంతేకాకుండా వీరిలో 18 మంది ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, నాన్ కేడర్ ఎస్పీలకు శాసనసభ ఎన్నికలకు సంబంధించిన ఎలాంటి బాధ్యతలు అప్పగించకూడదని ఆంక్షలు విధించింది. ఆయా అధికారులు అధికారులు సత్వరమే బాధ్యతల నుంచి తప్పుకోవాలని ఎన్నికల కమిషన్ ఆదేశించింది. ఆ స్థానంలో కొత్తగా వచ్చే వారికి వెంటనే బాధ్యతలు అప్పగించాలని స్పష్టం చేసింది. ఈ మూడు శాఖలకు కొత్త ముఖ్య కార్యదర్శులతోపాటు బదిలీ వేటుపడిన 20 మంది అధికారుల స్థానంలో కొత్త అధికారులను నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

దీంతో నూతన సీపీలు, ఎస్పీల నియామకంపై డీజీపీ అంజనీకుమార్ కసరత్తు ప్రారంభించారు. సీఈసీకి జాబితా పంపేందుకు డీజీపీ సిద్ధమవుతున్నారు. ప్రతి పోస్టుకు ముగ్గురు పేర్లతో జాబితాను ప్రభుత్వం పంపనుంది. ఆ ముగ్గురిలో ఒకరిని ఆయా పోస్టుల్లో ఈసీ ఎంపిక చేయనుంది.హైదరాబాద్ సీపీ రేసులో మహేష్ భగవత్, షికా గోయల్, శివధర్‌రెడ్డి, కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి, నాగిరెడ్డి, సజ్జనార్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. వీరిలో ముగ్గురి పేర్లతో సీఈసీకి ప్రభుత్వం లిస్ట్ పంపనుంది. రాష్ట్ర సర్కార్ పంపిన ముగ్గురి జాబితాలోని పేర్లపై అభ్యంతరాలు ఉంటే ఈసీ తిరస్కరించే అవకాశం ఉంది. మళ్లీ కొత్తగా పేర్లు ప్రతిపాదన చేయాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈసీ ఆదేశించవచ్చు. ఈసీ నిర్ణయం చేసిన తర్వాత ఆయా నియామకాలపై రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాల్సి ఉంటుంది. అక్టోబరు 3 నుంచి 5 వరకు ఎన్నికల కమిషన్ అధికారులు రాష్ట్రంలో పర్యటించారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖలపై సమీక్షించారు. పోలీసుశాఖతో నిర్వహించిన సమావేశంలో కొందరు అధికారుల పనితీరుపై ఈసీ అధికారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇందులో ఎస్పీ స్థాయి అధికారులే ఎక్కువగా ఉన్నారు.



ప్రతిపక్ష పార్టీలు కూడా కొందరు పోలీసు అధికారుల పనితీరును విమర్శిస్తూ వారిని మార్చాలని వినతిపత్రం సమర్పించాయి. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినందున అధికారులను మార్చే అధికారం కమిషన్‌కు ఉంటుంది. దీంతో పలువురు ఐఏఎస్,

ఐపీఎస్‌లను బదిలీ చేసింది. జిల్లా కలెక్టర్లు, సీపీలు, ఎస్పీలు బదిలీ జాబితాలో ఉన్నారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ హరీష్, మేడ్చల్ కలెక్టర్ అమోయ్ కుమార్, యాదాద్రి జిల్లా కలెక్టర్ కృష్ణారెడ్డి, నిర్మల్ కలెక్టర్ వరుణ్ రెడ్డిని బదిలీ చేసింది. వీరితో పాటు 13 మంది ఎస్పీలు, సీపీలను సైతం ట్రాన్స్‌ఫర్ చేసింది.

# ప్రపంచమంతా మా చట్టమే తెస్తాం'

## యుద్ధం వేళ హమాస్ కమాండర్ ప్రకటన

ఓవైపు గాజా పై ఇజ్రాయెల్‌సైన్యం దాడులు తీవ్రతరం చేస్తుండగా.. హమాస్ మరింత రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతోంది.హమాస్ కమాండర్ తమ సభ్యులకు ఇచ్చిన ఓ సందేశం ఈ యుద్ధాన్ని మరింత రక్తసిక్తం చేసేలా కన్పిస్తోంది. ఇజ్రాయెల్ తమ తొలి టార్గెట్ మాత్రమేనని, యావత్ ప్రపంచంపై తమ ప్రభావాన్ని విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అతడు ప్రకటించాడు.

హమాస్ కమాండర్ (%ఝుఝం జశీఎఝుఅనవతీ%) మహ్‌మౌద్ అల్ జహార్ మాట్లాడిన వీడియో ఒకటి ప్రస్తుతం సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. అందులో జహార్‌తో పాటు పలువురు హమాస్ సీనియర్ అధికారులు కన్పించారు. నిమిషానికి పైగా నిడివి ఉన్న ఆ వీడియోలో జహార్ మాట్లాడుతూ.. ''ఇజ్రాయెల్ కేవలం ప్రారంభ టార్గెట్ మాత్రమే. యావత్ భూగోళం మన చట్టం కిందకు రావాలి. యావత్ ప్రపంచంలో ఎలాంటి అన్యాయం, అణచివేత లేని వ్యవస్థ ఉండాలి. లెబనాన్, సిరియా, ఇరాక్ వంటి దేశాల్లో అరబ్‌లు, పాలస్తీనీయన్లకు వ్యతిరేకంగా జరుగుతున్న నేరాలు, హత్యలు ఇంకెక్కడా చోటుచేసుకోకూడదు'' అని అన్నాడు.



### యుద్ధ విస్తరణకు సంకేతమా?

హమాస్, లెబనాన్, సిరియాల నుంచీ ఇజ్రాయెల్ రాకెట్ దాడులను ఎదుర్కొంటున్న వేళ జహార్ వీడియో కలకలం రేపుతోంది. లెబనాన్‌లోని హెజ్‌బొల్లా, సిరియాలో తలదాచుకుంటున్న పాలస్తీనా హమాస్ దళాలు ఇజ్రాయెల్‌పై దాడికి దిగడంతో ఈ యుద్ధం మరిన్ని దేశాలకు విస్తరించే ప్రమాదముందని ఐరాస ఆందోళన వ్యక్తం చేస్తోంది.

కాగా.. ఈ వీడియో వైరల్ అయిన కొద్ది గంటలకే ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు హమాస్‌ను హెచ్చరిస్తూ ఓ ప్రకటన జారీ చేశారు. హమాస్‌కు వ్యతిరేకంగా తమ పోరు కొనసాగుతుందని, ఆ గ్రూప్‌ను నాశనం చేస్తామని హెచ్చరించారు. మరోవైపు గాజాలో వైమానిక దాడులు చేస్తున్న ఇజ్రాయెల్ సైన్యం.. త్వరలోనే క్షేత్రస్థాయిలో దాడులు చేసేందుకు సిద్ధమవుతోంది. ఇక హమాస్ చెరలో ఇజ్రాయెల్, ఇతర దేశాల పౌరులు బందీలుగా ఉన్నారు. ఇజ్రాయెల్ ఎలాంటి హెచ్చరికలు లేకుండా తమపై దాడులు చేస్తే.. ఆ బందీలను చంపేస్తామని హమాస్ ఇప్పటికే ప్రకటించింది. అయితే, ఇప్పుడు బందీల పరిస్థితి ఎలా ఉన్నదో మాత్రం తెలియరాలేదు.

# నేటినుంచి హైదరాబాద్‌కు ప్రత్యేక బస్సులు

## – దసరా ప్రయాణికుల కోసం సర్వీసులు



కొత్తగూడెం,అక్టోబర్12 (ఆర్ఎన్ఎ): ఆర్టీసీ పండుగ సీజన్లలో ఎక్కువ సర్వీసులు ఏర్పాటు చేసి అదనపు ఆదాయాన్ని ఆర్జిస్తున్నది. దసరాకూ ప్రయాణికుల సౌకర్యార్థం ఖమ్మం రీజియన్ పరిధిలోని ఖమ్మం, భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని ఖమ్మం, మధిర, సత్తుపల్లి, కొత్తగూడెం, భద్రాచలం, మణుగూరు నుంచి హైదరాబాద్‌కు ప్రత్యేక సర్వీసులు నడుపనున్నది. హైదరాబాద్‌లో ఉమ్మడి జిల్లాకు చెందిన ఎక్కువ మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఎంతోమంది వ్యాపారాలు, ఉద్యోగాల రీత్యా వెళ్లి అక్కడ కుటుంబాలతో స్థిరపడ్డారు. పండుగ సమయంలో వారంతా స్వస్థలాలకు వస్తారు కాబట్టి వారి కోసం ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు ఏర్పాటు చేస్తున్నది. ఈ నెల 13 నుంచి 23 వరకు ఈ సర్వీసులు ప్రయాణికులకు సేవలు అందిస్తాయి. ఖమ్మం డిపో నుంచి 230 సర్వీసులు, మధిర డిపో నుంచి 75, సత్తుపల్లి డిపో నుంచి 86, భద్రాచలం డిపో నుంచి 141, కొత్తగూడెం డిపో నుంచి 80, మణుగూరు డిపో నుంచి 83 ప్రత్యేక సర్వీసులు ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చనున్నాయి. ప్రయాణికుల నుంచి ఆర్టీసీ ఒక్క పైసా అయినా ఎక్కువ తీసుకోదు. సాధారణ చార్జీలు చెల్లించి ప్రయాణికులు ప్రయాణించొచ్చు. ప్రయాణికులను ప్రోత్సహించేం దుకు ఆర్టీసీ యాజమాన్యం వినూత్న నిర్ణయం తీసుకున్నది. ఈ నెల 21 నుంచి 23 వరకు, 28 నుంచి 30వ వరకు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణీకుల కోసం లక్కీడ్రా నిర్వహించనున్నది. ఆర్టీసీ యాజమాన్యం ప్రయాణికుల సౌకర్యార్థం సాధారణ చార్జీలతోనే ప్రత్యేక సర్వీసులు ఏర్పాటు చేస్తున్నది. ఈ అవకాశాన్ని ప్రయాణీకులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ కొత్తగూడెం డీఎం బాణాల వెంకటేశ్వరరావు అన్నారు.

# భారత్-కెనడా విదేశాంగ మంత్రుల రహస్య భేటీ!




వాషింగ్టన్, అక్టోబర్ 12(ః భారత్– కెనడా మధ్య దౌత్యపరమైన వివాదాలు కొనసాగు తున్న నేపథ్యంలో భారత విదేశాంగశాఖ మంత్రి ఎస్ జైశంకర్, కెనడా విదేశాంగమంత్రి మెలానీ
అమెరికాలో రహస్యంగా భేటీ అయినట్లు తెలుస్తోంది. ఈ మేరకు బ్రిటన్ వార్తా పత్రిక ఫినాన్షియల్ టైమ్స్ కథనం ప్రచురించింది. భారత్‌తో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులను పరిష్కరించేందుకు, న్యూఢిల్లీతో దౌత్యపరమైన సంబంధాలను పునరుద్ధరించేందుకు కెనడా ప్రభుత్వం ప్రయత్నిన్నట్లు పేర్కొంది. అయితే ఈ భేటీపై అటు కెనడా కానీ, ఇటు భారత్ కానీ ఏ విధమైన అధికారిక ప్రకటన చేయలేదు. కెనడా దౌత్యవేత్తలు దేశం విడిచి వెళ్లాలంటూ భారత్ గడువు విధించిన నేపథ్యంలో ఇరు దేశాల విదేశాంగ మంత్రులు సమావేశమవ్వడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇక ఖలిస్తానీ సానూభూతిపరుడు హర్దీప్ సింగ్ నిజ్జార్ హత్యలో భారత ఏజెన్సీల ప్రమేయం ఉందంటూ కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో చేసిన ఆరోపణలతో ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన సంబంధాలు దెబ్బతిన్న విషయం తెలిసిందే. కెనడా ఆరోపలను భారత్ తీవ్రంగా ఖండించింది. అనంతరం రెండు దేశాల దౌత్యపరమైన సంబంధాల్లో అనేక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఇరు దేశాలు దౌత్యవేత్తలను బహిష్కరించాయి. కెనడాకు వీసా సేవలను భారత్ నిలిపి వేసింది.

# కెనడా హిందూ దేవాలయాలలో దొంగతనాలు



ఓట్టావా, అక్టోబర్ 12 కెనడాలోని హిందూ దేవాలయాలే లక్ష్యంగా దొంగలు రెచ్చిపో తున్నారు. ఆదివారం ఒక్కరోజే మూడు వరుస దొంగతనాలు జరగటం అక్కడి హిందువుల్ని ఆందో ళనకు గురిచేసింది. ఈ ఘటనలపై కెనడా పోలీసులు అనుమానితుడి కోసం వెదుకులాట ప్రారంభిం చారు. నిందితుడి ఆనవాళ్లు చెబుతూ స్థానిక ప్రజల నుంచి సమాచారాన్ని సేకరిస్తున్నారు.
గ్రేటర్ టొరొంటో ఏరియా లోని ఓ హిందూ దేవాలయంలో దొంగ చొరబడి, అక్కడున్న డొనేషన్ బాక్సుల్లో నుంచి పెద్దమొత్తంలో నగదు చోరీ చేశాడు. అజాక్స్ పట్టణంలోనూ చోరీ జరిగింది. మొత్తం మూడు చోట్ల దొంగతనాలకు పాల్పడింది ఒకే వ్యక్తి' అని దుర్హాం రీజినల్ పోలీస్ ఒక ప్రకటన విడుదల చేసింది.

# లైంగిక వేధింపుల కారణంతొనే మహిళా మంత్రి రాజీనామా



చెన్నై,అక్టోబర్ 12 లైంగిక వేధింపులకు గురైనందుకే మంత్రి పదవికి రాజీనామా చేశానని పుదుచ్చేరి రవాణాశాఖ మంత్రి చందప్రియాంక పేర్కొన్నారు. మంగళవారం ఆమె తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. దీనికి గల కారణాలను వివరిస్తూ ప్రజలకు ఆమె ఓ లేఖ విడుదల చేశారు. 'అణగారిన వర్గానికి చెందిన నేను కులపరంగా, లైంగికపరంగా వేధింపులకు గురయ్యాను. ఆధిపత్య శక్తులకు వ్యతిరేకంగా పోరాడుతూ మంత్రిగా కొనసాగలేను' అని ప్రియాంక లేఖలో పేర్కొన్నారు. దీంతో ఆమెను ఇలా ఇబ్బంది పెట్టింది ఎవరన్న దానిపై చర్చ మొదలైంది. పుదుచ్చేరిలో 40 ఏళ్ల తర్వాత మహిళకు మంత్రివర్గంలో స్థానం లభించగా ఇప్పుడు ఆమె తీవ్ర విమర్శలు చేస్తూ రాజీనామా చేయడం సంచలనంగా మారింది.

# పారబాయిల్డ్ బియ్యం ఎగుమతులపై ఆంక్షల పొడిగింపు!



న్యూ ఢిల్లీ, అక్టోబర్ 12ః పారాబాయిల్డ్ బియ్యం ఎగుమతులపై విధించిన 20 శాతం
లెవీని కేంద్రం పొడిగించనుంది. 20 శాతం లెవీని విధిస్తూ ఈ ఏడాది జూలైలో కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం విదితమే. అయితే ఈ ఆంక్షలు అక్టోబర్ 15తో ముగుస్తాయి. దీంతో దేశీయంగా బియ్యం ధరలను అదుపు చేసే నెపంతో మరోసారి ఎగుమతులపై లెవీ అమలును పొడిగించాలని నిర్ణయం తీసుకున్నట్టు బ్లూమ్‌బర్గ్ సంస్థ వెల్లడించింది. మరోవైపు, చక్కెర ఎగుమతు లపై కేంద్రం ఆంక్షలు విధించనున్నట్టు తెలుస్తోంది. దీనిపై త్వరలో అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని బ్లూమ్‌బర్గ్ వెల్లడించింది. భారత్ ఆంక్షలు విధించనున్న నేపథ్యంలో ఈ ఏడాది 2 మిలియన్ల టన్నులకు మించి ఎగుమతులు ఉండకపోవచ్చని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నా యి. దీంతో విదేశాల్లో చక్కెర ధరలకు రెక్కలొచ్చే అవకాశం ఉంది.

# ఎపిలో కొత్త ఓటర్ల నమోదుకు అవకాశం

### 27న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణ

విజయవాడ,అక్టోబర్12 సార్వత్రిక ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో తుది ఓటర్ల జాబితా రూపొందించే కార్యక్రమంలో ఎన్నికల సంఘం నిమగ్నమైంది. ఇందులో భాగంగా ప్రస్తుతం ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్ ఫ్రీజింగ్‌లో పెట్టారు. ముసాయిదా జాబితా ప్రచురణ ఈనెల 27న జరుగుతుంది. ఆ రోజు నుంచి వెబ్‌సైట్ ఫ్రీజింగ్ తొలగించనున్నారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణలో భాగంగా నూతన ఓటరు నమోదు, తొలగింపు, సవరణలకు ఇచ్చిన దరఖాస్తు గడువు గతనెల 19వ తేదీతో ముగిసింది. 20వ తేదీ నుంచి ఎలక్షన్ వెబ్‌సైట్‌ను ఫ్రీజింగ్‌లో పెట్టారు. దీంతో ఆన్‌లైన్‌లో ఓట్ల మార్పులు–చేర్పులతో పాటు తొలగింపు పక్రియ తాత్కాలికంగా నిలిచిపోయింది. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఓటర్ల తొలగింపులకోసం వచ్చిన దరఖాస్తులకు నోటీసులు ఇచ్చి, సంజాయిషీ తీసుకుని ఆయా మండలాల పరిధిలోని అధికారుల వద్ద ఉంచుతారు. ఈనెల 27న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణ జరగనుంది. 28వ తేదీ నుంచి ఫ్రీజింగ్ తొలగించి, ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు స్వీకరిస్తారు. వాటితో పాటు ఓటు నమోదు, తొలగింపులు, సవరణలకు అవకాశం ఇస్తారు. 2024 జనవరి 5న తుది ఓటరు జాబితా ప్రచురించనున్నారు. ఈ నేపథ్యంలో తుది జాబితా తయారీకి అనుగుణంగా ఎన్నికల చర్యలు చేపట్టారు.

# టైటానిక్ సబ్‌మెరైన్ విషాదంపై అమెరికా కీలక ప్రకటన

వాషింగ్టన్, అక్టోబర్ 12 టైటానిక్ సబ్‌మెరైన్‌కు విషాదానికి సంబంధించిన అన్వేషణలో యూఎస్ కోస్ట్‌గార్డ్ కీలక విషయాన్ని ప్రకటించింది. ఈ ప్రమాదంలో చివరి అవశేషాన్ని స్వాధీనం చే సుకున్నామని వెల్లడించింది. టైటాన్ సబ్‌మెర్సిబుల్ నుండి మానవ అవశేషాలు భావిస్తున్న వాటితో పాటు, కొన్ని శిథిల భాగాలను సేకరించినట్లు తెలిపింది. అలాగే వీటిని వైద్య నిపుణుల విశ్లేషణ కోసం పంపింది. గత వారం వాటిని స్వాధీనం చేసుకుని యుఎస్ ఓడరేవుకు తరలించినట్లు
కోస్ట్ గార్డ్ తెలిపింది. అట్లాంటిక్ మహాసముద్రంలో టైటానిక్ శిధిలాల అన్వేషణకు వెళ్లి మార్గమధ్య లో సబ్‌మెరైన్ పేలిపోయిన ఘటన
విషాదాన్ని నింపింది. ఈ ఘటనలో ఇప్పటికే కొన్నింటిని సేకరిం చగా మిగిలిన శిథిలాల చివరి భాగాలను యూఎస్ కోస్ట్ గార్డ్ తాజాగా గుర్తించింది. కంపెనీ సీఈవో స్టాక్‌టన్ రష్ కూడా ఉన్నారు. మిగిలిన నలుగురు ప్రయాణికుల్లో బ్రిటిష్–పాకిస్తానీ వ్యాపారవేత్త షాజాదా దావూద్, అతని కుమారుడు సులేమాన్, బ్రిటిష్ వ్యాపారవేత్త హమిష్ హార్డింగ్, పాల్–హెన్రీ నార్గో లెట్, మాజీ ఫ్రెంచ్ నౌకాదళ డైవర్ ఉన్నారు.ఈ విషాదంపై ప్రపంచ వ్యాప్త విచారణ కొనసాగు తోంది.

# దేశానికి రోల్‌మోడల్‌గా తెలంగాణ

## – అభివృద్ధికి కేరాఫ్‌గా నిలిచింది: బిగాల

నిజామాబాద్,అక్టోబర్12 దేశానికే రోల్‌మోడల్‌గా తెలంగాణ రాష్ట్రం మారిందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణెశిశ్ అన్నారు. ఏ దేశం వెళ్లినా అక్కడి ఎన్నారైలు కూడా దీనిని అంగీకరిస్తారని అన్నారు. ప్రజలు మరోమారు కెసిఆర్‌ను ఆశీర్వదించి, అభివృద్ధికి బాటలు వేయాలని అన్నారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్శితులై వివిధ పార్టీలకు చెందిన చాలామంది కార్యకర్తలు, నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. పార్టీలో చేరిన వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని తెలిపారు. అభివృద్ధిని చూసి ఓటెయ్యండని ఎమ్మెల్యే బిగాల కోరారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూడలేకే కాంగ్రెస్ పార్టీ నాయకులు అబద్ధపు పథకాలను ప్రచారం చేస్తూ, ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ మోసాలతో కూడుకున్నదని మండిపడ్డారు. అభివృద్ధి అంటేనే బీఆర్ఎస్ పార్టీ అని, ప్రజలకు నిరంతరం అండగా ఉంటున్నదన్నారు. గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో అభివృద్ధి చేసిందని, ప్రజలు మరోసారి ఆశీర్వదించాలని కోరారు.

# వైద్యాంప్రజారోగ్యంపై 15న సదస్సు

గుంటూరు,అక్టోబర్12 : వైద్యాంప్రజారోగ్యం అనే అంశంపై ఈ నెల 15న సిపిఎం ఆధ్వర్యంలో గుంటూరులో రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.నేతాజి తెలిపారు. ప్రజారోగ్యం ప్రజలందరి హక్కుగా ఉండాలని, వైద్య ఆరోగ్య రంగానికి కేంద్ర, రాష్ట్ర బడ్జెట్‌లలో నిధులు పెంచాలని తదితర డిమాండ్లతో దీనిని నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ మేరకు గుంటూరులో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సదస్సును ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు ప్రారంభిస్తారన్నారు. 'కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్య విధానాలు–ప్రస్తుత పరిస్థితులు' అనే అంశంపై జెవివి రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ యం.గేయానంద్, 'ఆంధ్రప్రదేశ్‌లో ప్రజారోగ్యాంప్రస్తుత పరిస్థితులు' అనే అంశంపై నెల్లూరు పీపుల్స్ పాలీక్లినిక్ సూపరింటెండెంట్ డాక్టర్ బి.రాజేశ్వరరావు, ఆరోగ్య హక్కు చట్టాం2023పై ప్రజారోగ్య వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు డాక్టర్ కె.సాయిప్రసాద్ ప్రసంగిస్తారని తెలిపారు. నెఫ్రాలజీ వైద్యులు గొంది శివరామయ్య, ప్రజారోగ్య వేదిక రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ ఎం.వి.రమణయ్య, టి.కామేశ్వరరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు తదితరులు పాల్గంటారన్నారు. వైద్యం, ప్రజారోగ్యాన్ని ప్రభుత్వాలు బాధ్యతగా తీసుకోవాలని జరిగే ఈ సదస్సును జయప్రదం చేయాలని కోరారు.

# విచారణాధికారిని మార్చడం తగదు

గుంటూరు,అక్టోబర్12 అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో విచారణాధికారిగా ఉన్న అదనపు ఎస్పీ జయరామరాజును మార్చడం వెనుక కుట్ర ఉందని టిడిపి సీనియర్ నేత జివి ఆంజనేయులు ఆరోపించారు. కొత్త ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్‌గా జయరామరాజు స్థానంలో డీఎస్పీ విజయభాస్కర్‌ను ఎందుకు నియమించారని ప్రశ్నించారు. ఏఎస్పీ స్థాయి అధికారి జయరాజు ప్రభుత్వం మాట వినడం
లేదా? విజరుభాస్కర్‌తో కేసును తాము అనుకున్నట్టుగా నడిపిద్దామనుకుంటున్నారా అని ప్రశ్నించారు. కేసు కీలకమైన దశలో ఉన్నప్పుడు బెయిల్ ఇవ్వొద్దని చెప్పే ప్రభుత్వం.. ఇప్పుడు ఈ దశలో విచారణాధికారిని ఎలా మారుస్తారని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే అధికారుల కుటుంబాలు కూడా కేసులు జరుగుతున్న తీరుపై ఆలోచన చేయాలన్నారు. ఇప్పుడు తప్పుడు విధానాల్లో వెళ్తే.. భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని ఎద్దేవా చేశారు.


# బెన్ను గ్రహశకలంలో నీటి ఆనవాళ్లు-నాసా

న్యూయార్క్, అక్టోబర్ 12ః అంతరిక్షం నుంచి భూమిపైకి తీసుకొచ్చిన బెన్ను గ్రహశక లం నమూనాల్లో నీరు, కార్బన్ ఆనవాళ్లు ఉన్నట్టు అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ –నాసా వెల్ల డించింది. ఈ గ్రహశకలంలో నీరు, కార్బన్ సమృద్ధిగా ఉన్నట్టు.. అవే భూమి ఏర్పడటా నికి కీలకమ ని నాసా పేర్కొంది. కాగా, ఇటీవల బెన్ను అనే గ్రహశకలం నుంచి రాళ్లు, దుమ్మును అంతరిక్షం నుంచి నాసా తీసుకొచ్చిన విషయం తెలిసిందే. 2016లో నాసా ఓసిరిస్ రెక్స్ మిషన్‌ను ప్రయోగిం చగా.. ఆ మిషన్ 2020లో బెన్ను గ్రహశకలం నుంచి నమూనాలను సేకరించింది.

# సంపాదకీయం

## అన్ని పార్టీలదీ అధికార దాహమే!

ఎన్నికల్లో లబ్ధిపొందడం, అధికారంలో కొనసాగడం, తమకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకోవడం..అదే పాలనగా అద్భుతమైన పాలనా తీరుగా అభివర్ణిస్తూ పాలక పార్టీలు ప్రజలను వంచిస్తున్నాయి. ఎన్నికల్లో ప్రజలను బురిడీ కొట్టించడం కోసం బిజెపి, కాంగ్రెస్ సహా ప్రాంతీయ పార్టీలు పోటీపడుతున్నాయి. ప్రజలకు అరచేతిలో స్వర్గం చూపిస్తున్నాయి. కొండమీది కోతిని తెచ్చి ఇస్తామని అంటున్నాయి. అలవికాని ఆశలు చూపుతున్నాయి. ఆచరణ సాధ్యం కాని హామీలు ఇస్తున్నాయి. భారత్‌లో రాజకీయాలను రానురాను..తమ స్వంత వ్యవహారాల్లాగా మార్చుకోవడం జాతీయస్థాయిలో అయినా, ప్రాంతీయ స్థాయిలో అయినా ఆయా పార్టీలు అలవర్చుకున్నాయి. అధికారంలోకి వస్తేచాలు..ఏదైనా చేయవచ్చన్న ధీమాలో పార్టీలు ఉన్నాయి. అక్రమ సంపాదనలు, అధికార దర్పం సాధారణ విషయంగా మారుతోంది. కేంద్రంలోని బిజెపి, కాంగ్రెస్‌తో పాటు రాష్ట్రాల్లోని ప్రాంతీయ పార్టీలు ఇందుకు అతీతులేం కాదన్న రీతిలో పరిస్థితులు ఉన్నాయి. అధికారం లో ఉంటే అదేదో తమ సొంత వ్యవహారాల్లో చేసేస్తున్నారు. చట్టాలు, రాజ్యాంగం అన్నీ మరచిపోతున్నారు. తాము చేస్తున్నదే సరైన విధానం అన్న రీతిలో వ్యవహరిస్తున్నారు. అన్నిచోట్లా ఆధిపత్య రాజకీయాలు నడుస్తున్నాయి. ఈ నిరంకుశత్వ విధానాల కారణంగా ప్రజలకు చేటుగా తయారయ్యింది. రాష్ట్రానికి అన్యాయం చేస్తున్న ఎపికి చెందిన పార్టీలు బిజెపిని మాత్రం ప్రశ్నించడం లేదు. వైసిపి, టిడిపిలు పరస్పర కలహం వల్ల నష్టపోతున్నది ప్రజలే అని గుర్తించడం లేదు. పరస్పర విరుద్ధమైన వైసిపి, టిడిపి, జనసేన మూడింటినీ లోబర్చుకోవడం కోసం మరోవైపు కేంద్రంలోని బిజెపి చేయని ప్రయత్నాలు లేవు. తెలంగాణ లోనూ బిఆర్ఎస్ పైనా బిజెపి ఒత్తిడి పెంచడం చూస్తున్నాం. అలాగే అధికారంలో ఉన్న వైసిపి, బిఆర్ఎస్‌లు కూడా అధికార దుర్వినియోగంలో ముందున్నాయి. తమకు ఎదురులేదన్న రీతిలో పాలకులు ఉన్నారు. ప్రాంతీయ పార్టీలు పరస్పర కలహాలతో జుట్టును కేంద్రం చేతుల్లో పెడుతున్నారు. దీంతో పరిస్థితి దారుణంగా తయారైంది. లౌకిక ప్రజాస్వామ్యాన్ని, సమాఖ్య తత్వాన్ని కాలరాచే రాజకీయ దాడులకూ, కుయుక్తులకూ పాలకుల తీరు అద్దం పడుతున్నది. ప్రాంతీయ పార్టీలు తమ మనుగడ కోసం కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీకి తలవంచుతున్న తీరు అత్యంత దుర్మార్గం కాక మరోటి కాదు. దీనికితోడు ఆయా పార్టీలు కూడా కేంద్రంలో ఉన్న పార్టీలకు తలొగ్గి తమ పబ్బం గడుపుతున్నాయి. వచ్చే ఎన్నికల నాటికి ఎలాగోలా ప్రత్యక్ష పరోక్ష మద్దతుదారులను పెంచుకోవడం ద్వారా అధికారన్ని మరింత పదిలం చేసుకోవాలన్న ఎత్తుగడలో బిజెపి ఉంది. ఒక దశలో మోడీ విధానాలపై విరుచుకుపడిన కెసిఆర్ ఇటీవల మౌనం దాల్చడంతో బిజెపి, బిఆర్ఎస్‌లు మళ్లీ దగ్గరయ్యాయనే సందేహాలు వస్తున్నాయి. పారదర్శకత లేని పాలక పార్టీల వ్యూహాలు, అవకాశవాదాలు ప్రజలకు పెద్దగా ఉపయోగం లేదు. ఓట్ల వేటకోసం ఎపి సిఎం జగన్ మాత్రం కేవలం డబ్బుల పందేరాన్ని నమ్ముకున్నారు. టిఆర్ఎస్ కాస్తా బిఆర్ఎస్‌గా మారిన తర్వాత దేశవ్యాపితంగా ప్రత్యామ్నాయం తీసుకొస్తామని అన్న కెసిఆర్ ప్రగతిభవన్‌కు పరిమితం అయ్యారు. . అయితే తాము ప్రస్తుతానికి మహారాష్ట్రలో మాత్రమే పోటీ చేస్తామని ఇటీవల కెటిఆర్ స్పష్టీకరించారు. బిఆర్ఎస్ నేస్తంగా వున్న మజ్లిస్ నేత ఒవైసీ కూడా మూడో ఫ్రంట్ కెసిఆర్ నాయకత్వాన ఏర్పడాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సర్వేలు కాంగ్రెస్‌కు అనుకూలంగా వుండగా బిజెపి నేతలు మాత్రం తమకు అనుకూలంగా వుంటాయనీ హంగ్ సభలో బిజెపినే ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ప్రకటించారు. టిడిపి అనుకూల ఓటర్లు ఆంధ్ర ప్రాంత ఓటర్ల కోసం ఇదంతా చేస్తున్నారనే భావన బలపడింది. బిజెపి కూడా రకరకాలుగా స్పందించింది. తెలంగాణలో బిఆర్ఎస్ వ్యతిరేక ఓట్లలో చీలిక తేవడానికే బిజెపి కుట్రలు చేస్తున్నదని అనేకులు భావిస్తున్నారు. కాంగ్రెస్‌లో అనేక సమస్యలు, అనైక్యతలు వున్నా బిఆర్ఎస్‌కు అదే ప్రధాన ప్రత్యర్థి అని కెసిఆర్ కూడా అంగీకరించి వున్నారు. అందువల్లనే బహుశా దానికి అవకాశం లేకుండా చేయడం కోసం మోడీ రంగంలోకి దిగారనుకోవాల్సి వుంటుంది. దక్షిణాదిన అసలే టికానా లేని బిజెపి కాంగ్రెస్‌కు ఏ విధంగానూ అవకాశం ఇవ్వకూడదనే గట్టి వైఖరితో వుంది.మరోవైపు చంద్రబాబు అరెస్టు కేంద్ర బిజెపి అండదండలు కనీసం ఆమోదం లేకుండా జరిగి వుండదని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. తెలుగుదేశంలోనూ చాలా మందిలో ఇదే భావం వుంది. అయినా సరే ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి లోకేష్, బాలకృష్ణ, అచ్చెంనాయుడు వంటి వారు బిజెపికి సంబంధం లేదని పదేపదే చెబుతున్నారు. ఆ బిజెపి నేతలతో కలసి మాట్లాడితే ఏదో ఉపశమనం దొరుకుతుందని ఢిల్లీలో మకాం వేసి మంతనాలు జరుపు తున్నారు. గతంలో చంద్రబాబు, ఇప్పుడు పవన్ కళ్యాణ్ మోడీ సర్కారును పోటీపడి పొగుడుతూనే వున్నారు. కేంద్రంలో మోడీని, రాష్ట్రంలో జగన్‌ను ఓడించడం కోసం టిడిపి, జనసేనలతో కలసి వెళ్తామని సిపిఐ ప్రకటించింది. బిజెపితో ప్రత్యక్ష పరోక్ష అవగాహన అనుబంధం వున్న వారెవరితోనూ కలిసే అవకాశమే లేదని సిపిఎం నాయకులు వెల్లడించారు. ఏక కాలంలో పరస్పర విరుద్ధమైన వైసిపి, టిడిపి, జనసేన మూడింటినీ లోబర్చుకోవడమే గాక బిఆర్ఎస్ పైనా ఒత్తిడి పెంచడం చూస్తున్నాం. తమలో తాము కలహించుకుంటూ రాష్ట్రానికి అన్యాయం చేసే ఈ పార్టీలు బిజెపిని మాత్రం ప్రశ్నించడం లేదు. పైపెచ్చు పరస్పర కలహాలతో జుట్టు దాని చేతుల్లోనే పెడుతున్నారు.



# కాంగ్రెస్‌ను నమ్ముకుంటే ప్రజలకు శఠగోపం

### ఎవరొచ్చినా 24 గంటల కరెంట్ కట్ - ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి



నిజామాబాద్,అక్టోబర్12 కాంగ్రెస్‌ను నమ్ముకుంటే ప్రజలకు శఠగోపం తప్పదని, అధికారం కోపం వారు తన్నులాడుకోవడం కూడా తప్పదని ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అన్నారు. అధికారం కోసం కాంగ్రెస్ నేతలు ఎంతకైనా తెగిస్తారని మండిపడ్డారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కరెంట్ మాటలే ప్రజలు గుర్తించి నడచుకోవాలన్నారు. ప్రజలు జాగ్రత్తగా లేకపోతే తెలంగాణ భవిష్యత్తు ప్రమాదంలో పడే అవకాశం ఉందని హెచ్చరించారు. రేవంత్‌రెడ్డి పార్టీ టికెట్లను అమ్ముకుంటున్నట్లు వస్తున్న ఆరోపణలు చూస్తుంటే ఆ పార్టీ ఎంతకు దిగజారిందో అర్థం చేసుకోవచ్చని అన్నారు. సొంత పార్టీ అభ్యర్థులనే దోచుకుంటున్నకాంగ్రెస్ నాయకులు, పొరపాటున అధికారంలోకి వస్తే ప్రజలను కూడా దోచుకుంటారని హెచ్చరించారు. రైతులకు 24 గంటల కరెంట్ ఉచితంగా ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని, మూడు గంటలు చాలన్న రేవంత్ రెడ్డి ఎలాంటి లీడరో ప్రజలు గుర్తించాలని అన్నారు. విద్యుత్ రంగాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దని అన్నారు. దశాబ్దాలు కొట్లాడిన బాగుపడని తాండాలు ఇప్పుడు కేసీఆర్ నాయకత్వంలో బాగుపడుతున్నాయి. గిరిజనులకు కేసీఆర్ ఆత్మగౌరవాన్ని ఇస్తున్నారు. కేసీఆర్ ప్రభుత్వం వచ్చాక ప్రతి జిల్లాకు మంచి నీళ్లు అందాయి. అన్నిరంగాల్లో తెలంగాణ అభివృద్ధి చెందుతోందని అన్నారు. ప్రచారంలో ఇవన్నీ తాము ప్రజలకు వివరిస్తున్నామని అన్నారు. జనంలో బీఆర్ఎస్ పార్టీపై స్పందన బాగా కనిపిస్తుంది. ఒక్క చోట కూడా ప్రభుత్వంపై వ్యతిరేకత కనిపించటం లేదన్నారు. మళ్లీ కేసీఆర్ సీఎం అయితేనే అన్నిరంగాలు బాగుపడతాయని జనం నమ్ముతున్నారు. ఎన్నికలు వస్తున్నాయనే కాంగ్రెస్ నాయకులు కల్ల బొల్లి మాటలతో మభ్యపెట్టడానికి బస్సుయాత్రతో వస్తారు. వారిని నమ్మితే బతుకులు ఆగం అవుతాయని అన్నారు. ఇన్నేళ్లలో ఏం చేయని కాంగ్రెస్, బీజేపీ పార్టీల నేతలు మళ్లీ ఓట్లు అడగడానికి వస్తున్నారు. దేశంలో తెలంగాణను కేసీఆర్ నంబర్ వన్ స్థానంలో నిలిపారు. కాంగ్రెస్ పార్టీకి ఒక్క ఛాన్స్ కాదు, లక్ష ఛాన్సులు ఇచ్చినా దేశం బాగుపడ దన్నారు.. వచ్చే ఎన్నికల్లో సమష్టిగా పనిచేసి నియోజకవర్గంలో విజయ బావుటాను ఎగురవేద్దామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కార్యకర్తలకు ఎలాంటి ఆపద వచ్చినా తాను అండగా ఉంటానని భరోసానిచ్చారు. తన ఇంటి తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని, ఎవరైనా తన ఇంటికి వచ్చి మాట్లాడవచ్చన్నారు. పార్టీ నాయకుల మోసపూరిత మాటలు నమ్మొద్దన్నారు.

# కాంట్రాక్టు మహిళా ఉద్యోగికీ ప్రసూతి సెలవులు ఇవ్వాల్సిందే



న్యూ ఢిల్లీ, అక్టోబర్ 12 కాంట్రాక్టు ఉద్యోగినికీ ప్రసూతి సెలవులు ఇవ్వాల్సిందేనని ఢిల్లీ హైకోర్టు స్పష్టంచేసింది. ప్రసూతి సెలవులను నిరాకరించడం అమానవీయమని కూడా కోర్టు ఈ సందర్భంగా పేర్కొంది. కాంట్రాక్టు ఉద్యోగం అనే సాకు చెప్పి సెలవులను నిరాకరించడం ఆమె ప్రాథమిక హక్కులను కాలరాయడమే అంది. ఢిల్లీ యూనివర్సిటీలో కాంట్రాక్టు పద్ధతిలో సహాయకు రాలిగా పని చేస్తున్న ఓ ఉద్యోగిని ప్రసూతి సెలవులు తీసుకోగా.. ఆమెను యూనివర్సిటీ సర్వీస్ నుంచి తొలగించింది. దీనిపై ఆమె ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌ను జస్టిస్ చంద్రధరి సింగ్ విచారణ చేపట్టారు. కాంట్రాక్టు ఉద్యోగం అయినంత మాత్రాన నోటీసులు లేకుండా ఉద్యోగం నుంచి తొలగించడం చట్టవిరుద్ధమని హైకోర్టు పేర్కొంది. వెంటనే ఆమెను సర్వీసులోకి తీసుకొని, నష్టపరిహారంగా రూ.50 వేలు చెల్లించాలని యూనివర్సిటీని ఆదేశించింది.

# ఈ నెల 21న గగన్‌యాన్ మిషన్ తొలి పరీక్ష




సూళ్లూరుపేట,అక్టోబర్ 12 గగన్‌యాన్ మిషన్‌లో భాగంగా మొట్టమొదటి వెహికల్ డెవలప్‌మెంట్ ఫ్లైట్(టీవీ–డీ1)ను ఈ నెల 21న తిరుపతి జిల్లా శ్రీహరికోట నుంచి చేపట్టనున్నారు. దీని కోసం వాహనాన్ని మొదటి ప్రయోగ వేదికపైకి తీసుకొచ్చారు. పరీక్షలో భాగంగా మాడ్యూల్‌ను అంతరిక్షంలోకి పంపడం, దానిని సముద్రంలో పడేలా చేయడం, అనంతరం మాడ్యూల్‌ను స్వాధీనం చేసుకుని పునర్వినియోగానికి సిద్ధం చేయడం వంటివి చేపట్టనున్నారు. నావికాదళం ఇప్పటికే మాడ్యూల్‌ను తిరిగి పొందేందుకు అవసరమైన మాక్ ఆపరేషన్లను చేపట్టింది. సిబ్బంది మాడ్యూల్‌తో పాటు టీవీ–డీ1 క్రూఎస్కేప్ సిస్టమ్‌ను ఇస్రో పరీక్షించనుంది. అంతరిక్షంలో వ్యోమనౌక సమస్యను ఎదుర్కొంటే సిబ్బందిని తిరిగి భూమికి తీసుకురావడంలో ఇది సాయపడ నుంది. ప్రయోగం విజయవంతమయితే మొదటి మానవరహిత గగన్‌యాన్ మిషన్‌గా ఇది నిలవనుంది.

# హమాస్ దాడిలో ఇరాన్ పాత్రపై మరోమారు స్పందించిన అమెరికా



వాషింగ్టన్, అక్టోబర్ 12(ఆర్ఎన్ఏ): ఇజ్రాయెల్‌పై హమాస్ దాడుల వెనుక ఇరాన్ పాత్రపై నిర్దిష్ట సమాచారమేమీ లేదని అమెరికా తెలిపింది. మిలిటెంట్ల గ్రూపులోని పోరాట విభాగానికి నిధులు అందిస్తున్నట్లు మాత్రం స్థూలంగా కనిపిస్తోందని పేర్కొంది. 'హమాస్‌కు పోరాటంలో సింహభాగం నిధుల్ని ఇరాన్ సమకూరుస్తోంది. మొదటి నుంచీ మేం ఇదే చెబుతున్నాం. వారికి కావాల్సిన శిక్షణ ను ఆ దేశమే ఇచ్చింది. ఇతరత్రా శక్తిసామర్థ్యాలను అదే సమకూర్చింది. చాలాఏళ్లుగా హమాస్‌తో వారు సంప్రదింపుల్లో ఉన్నారు. ప్రస్తుత పరిణామాలకు ఇవన్నీ కలిసి కారణమయ్యాయి. దాడి గురించి ఇరాన్‌కు ముందే తెలుసా, ఆ దేశమే దానికి ప్రేరేపించిందా అనేది మాకు తెలియదు. వీటిపై ఇజ్రాయెల్‌తో రోజువారీ ప్రాతిపదికన మాట్లాడుతున్నాం' అని అమెరికా జాతీయ భద్రత సలహాదారుడు జేక్ సులివాన్ విలేకరులకు చెప్పారు. అటు ఉక్రెయిన్‌కు, ఇటు మిత్రదేశమైన ఇజ్రాయెల్‌కు అన్నివిధాలా తమ సహకారం కొనసాగుతుందని చెప్పారు. ఇక, హమాస్ దాడుల్లో 22 మంది అమెరికన్లు మరణించారని అధ్యక్షుడు జో బైడెన్ తెలిపారు. మరికొంతమంది గాజాలో బందీలుగా ఉన్నారని చెప్పారు. పశ్చిమాసియా ఘర్షణ నేపథ్యంలో ఆయన మాట్లాడారు. హమాస్ కు మద్దతుగా దాడులకు దిగవద్దని ఇరాన్‌తోపాటు లెబనాన్‌లోని హెజ్‌బొల్లా మిలిటెంట్లను హెచ్చరిం చారు. అమెరికా నుంచి తొలి విడత ఆయుధ సామగ్రి ఇజ్రాయెల్ చేరుకుంది. బుధవారం కార్గో విమానంలో ఇవి వచ్చాయని పేర్కొంటూ ఇజ్రాయెల్ సైన్యం ఒక వీడియోను విడుదల చేసింది. బైడెన్ వ్యాఖ్యలపై హమాస్ స్పందించింది. అవి పక్షపాతంతో కూడుకున్న వ్యాఖ్యలని విమర్శిం చింది. ఇజ్రాయెల్ ఆక్రమణలను అడ్డుకోవడానికి పోరాడటం పాలస్తీనా వాసుల హక్కని స్పష్టంచేసింది.

## ఎనిమిది రోజుల్లో 108 మంది మృతి

ముంబయి, అక్టోబర్ 12 బీజేపీ అధికారంలో ఉన్న మహారాష్ట్రలోని సర్కార్ దవాఖా నాల్లో నెలకొన్ని అధ్వాన పరిస్థితులు రోగుల ప్రాణాల్ని బలికొంటున్నాయి. నాందేడ్ ప్రభుత్వ ఆసుపత్రిలో గత 24 గంటల్లో (బుధవారం ఉదయం 8గంటల నాటికి) మరో 11 మంది రోగులు ప్రాణాలు కోల్పోయినట్టు అధికారులు తెలిపారు. ఇక్కడ గత 8 రోజుల్లో మొత్తం మరో 108 మంది రోగులు చనిపోయారు. సెంట్రల్ నాందెడ్‌లోని శంకర్రావు చవాన్ ప్రభుత్వ మెడికల్ కాలేజీ, దవాఖాన డీన్ శ్యామ్ వాకోడే ఈ మరణాలపై మాట్లాడుతూ దవాఖానలో 24 గంటల్లో సగటు మరణాల రేటు 11కు తగ్గించగలిగామని అన్నారు. దవాఖానలో వైద్య సేవలపై విపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. నాందేడ్ దవాఖానలోని 'ఎన్ఐసీయూ'లో కేవలం ముగ్గురు నర్సులతో వైద్య సేవలు అందిస్తున్నారని మాజీ సీఎం అశోక్ చవాన్ తప్పుబట్టారు.

...

# పశ్చిమాసియా శాంతి చర్చల పునరుద్ధరణకు రష్యా, చైనాల పిలుపు



గాజా,అక్టోబర్ 12ఇజ్రాయిల్ పైన పాలస్తీనా మిలిటెంట్ గ్రూపు హమాస్ చేసిన మెరుపు ఆకస్మిక దాడులపైన అత్యవసరంగా చర్చించటానికి సమావేశమైన ఐక్యరాజ్య సమితి భద్రతామండలిలో రష్యా, చైనాలు మధ్యప్రాచ్య శాంతి చర్చల పునరుద్ధరణ జరగాలని వాదిం చాయి. యుద్ధ విరమణ తక్షణమే జరగటం ముఖ్యం. ఎప్పటినుంచో ఆగిపోయిన అర్థవంతమైన చర్చలు జరగాలంటే కాల్పుల విరమణ అవసరమని రష్యా శాశ్వత ప్రతినిధి వాస్సిలీ నెబెన్జియా భద్రతామండలిలో చేసిన ఉపన్యాసంలో పేర్కొంది. పౌరులపైన జరిగిన దాడులన్నింటినీ రష్యా ఖండించిందని నెబెన్జియా ప్రకటించింది. ప్రపంచం రెండు రాజ్యాల పరిష్కారానికి చొరవ చూపాలని చైనా రాయబారి జాంగ్ జున్ భద్రతామండలి సమావేశానికి ముందే [illegible]ను. సభ్య దేశాల మధ్య [illegible] ఏకాభిప్రాయం లేనందున భద్రతామండలి ఎలాంటి సంయుక్త ప్రకటననూ విడుదల చేయలేదు. పాలస్తీనా సమస్యను పరిష్కరించటంలో అమెరికా పాలస్తీనా ప్రజల ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకోలేదని రష్యా అధ్యక్షుడు పుతిన్ అన్నారు. ఐక్యరాజ్య సమితికి చెందిన భద్రతామండలి చేసిన తీర్మానాలకనుగుణంగా పాలస్తీనా ప్రజలకు ప్రత్యేక స్వతంత్ర రాజ్యాన్ని ఏర్పాటు చేయటం మినహా మరో మార్గంలేదని ఆయన ప్రకటించాడు. మాస్కోలో ఇరాకీ ప్రధాని మహమ్మద్ అల్ సుడన్ తో సమావేశమైనప్పుడు పుతిన్ ఈ విషయాలను ప్రస్తావించారు. పాలస్తీనాలో ఇటువంటి పరిస్థితి ఏర్పడటానికి అమెరికానే ప్రధాన కారణమని అంతకుముందు రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లవ్ రోవ్ [illegible] ఖండించమని 15దేశాల సభ్యత్వమున్న భద్రతామండలిని అమెరికా కోరింది. అనేక దేశాలు అందుకు సమ్మతించాయని, అయితే ఏకాభిప్రాయం లేనందున సంయుక్త ప్రకటనను విడుదల చేయటం సాధ్యపడలేదని అమెరికా ఉప రాయబారి రాబర్ట్ ఉడ్ అన్నాడు. ఐక్యరాజ్య సమితి తీర్మానాలను అమలు చేయనందున పాలస్తీనాలో ఒక హింసాత్మక విషవలయం ఏర్పడిందని అంతకుముందు రష్యా అభివర్ణించింది. మధ్య ప్రాచ్చంలోను, పాలస్తీనా–ఇజ్రాయిల్ సమస్యను పరిష్కరించేందుకు నియమించబడిన రష్యా, అమెరికా , యూరోపియన్ యూనియన్, ఐక్యరాజ్య సమితితో కూడిన గ్రూపును పనిచేయకుండా చేసింది పశ్చిమ దేశాలేనని రష్యా పేర్కొంది. ప్రస్తుత పరిస్థితికి ఇజ్రాయిల్ కూడా కొంతవరకు కారణమని, శాంతి ప్రక్రియను పునరుద్ధరించాలని అరబ్ దేశాలు కోరుతున్నాయి.

# న్యూస్ క్లిక్‌కు బిగుస్తోన్న సీబీఐ ఉచ్చు

న్యూ ఢిల్లీ , అక్టోబర్ 12ఆన్‌లైన్ న్యూస్ పోర్టల్ న్యూస్‌క్లిక్ గత కొన్ని రోజులుగా వార్తల్లో వినిపిస్తున్న పేరు. చైనా నుంచి నిధులు అందుతున్నాయనే ఆరోపణలతో దాని వ్యవస్థాపకుడు ప్రబీర్ పురకాయస్థను ఇటీవల ఢిల్లీ పోలీసులు అరెస్ట్ చేయడం కలకలం రేపింది. సీబీఐ కూడా రంగంలోకి దిగి దర్యాప్తు చేపడుతోంది. అందులో భాగంగా బుధవారం ఉదయం నుంచి న్యూస్ క్లిక్ వ్యవస్థాపకుడు ప్రబీర్ ఇళ్లు, ఆఫీస్‌లో సీబీఐ సోదాలు నిర్వహిస్తోంది. ఏకకాలంలోఇళ్లు, ఆఫీస్‌లో తనిఖీలు చేపట్టారు. ఇప్పటికే, ఆ సంస్థలో పనిచేసే సీనియర్ జర్నలిస్టులు, ఉద్యోగుల ఇళ్లల్లో ఢిల్లీ పోలీసులు సోదాలు చేపట్టారు. ప్రబీర్‌తో పాటు హెచ్‌ఆర్ హెడ్ అమిత్ చక్రవర్తిని అరెస్ట్ చేసి కస్టడీలోకి తీసుకున్నారు. నిధులు వ్యవహారం గురించి వారిని ప్రశ్నిస్తున్నారు. భారత్‌కు వ్యతిరే కంగా ప్రచారం చేసేందుకు న్యూస్ క్లిక్‌కు చైనా నుంచి నిధులు అందినట్లు దర్యాప్తు సంస్థలు ఆరోపిస్తున్నాయి. ప్రబీర్‌పై ఉగ్రవాద వ్యతిరేక చట్టం కింద పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో లోతుగా దర్యాప్తు చేయాల్సి ఉండటంతో సీబీఐ కూడా రంగంలోకి దిగింది. కేసు నమోదు చేసి విచారణ చేపట్టింది. దీంతో న్యూస్ క్లిక్‌కు సీబీఐ ఉచ్చు బిగుస్తోంది. అయితే, 'న్యూస్ క్లిక్' వ్యవస్థాపకుడు ప్రబీర్ పుర్కాయస్థ తదితరులపై ఢిల్లీ పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్, వాస్తవానికి, తీవ్రవాదం మినహా మరే ఇతర నేరాలను వెల్లడించని అస్పష్టమైన ఆరోపణల సమ్మేళనంగా వుంది. 'న్యూస్ క్లిక్'లో ప్రచురితమైన ఏ వార్తా కథనం లేదా సమాచారాన్ని ఉటంకించకుండానే, దేశ భద్రతను దెబ్బ తీయడానికి కుట్ర పన్నడం దగ్గర నుండి 2019 పార్లమెంట్ ఎన్నికలకు అంతరాయం కలిగించడం వరకు, ప్రభుత్వంపై అసంతృప్తికి కారణమవడం నుండి కీలక సేవలకు అంతరాయం కలిగించడం వరకు అనేక నేరాలకు పాల్పడ్డారంటూ ఎఫ్ఐఆర్ పేర్కొంది. కుట్రకు పాల్పడ్డారని, వివిధ గ్రూపుల మధ్య శతృత్వాన్ని పెంపొందించడానికి ప్రయత్నించారంటూ చట్ట వ్యతిరేక కార్యకలాపాల


నిరోధక చట్టం (యు.ఎ.పి.ఎ–ఉపా), ఐపిసి నిబంధనలను వర్తింపచేశారు. చట్టవ్యతిరేక కార్యక లాపంగా లేదా తీవ్రవాద చర్యగా పేర్కొనగలిగే ఎలాంటి విధ్వంసకర చర్యను ఆ ఎఫ్ఐఆర్‌లో ప్రస్తావిం చకపోవడం అన్నింటి కంటే గుర్తుంచు కోదగ్గ అంశంగా వుంది. అరుణాచల్ ప్రదేశ్, కాశ్మీర్‌లు భారత్‌లో భాగం కాదని చూపించే ఇ-మెయిల్స్ మార్పిడి ప్రాతిపదికగా కుట్ర జరిగిం దంటూ ఎఫ్ఐఆర్ ప్రస్తావించింది. 2020–21లో రైతుల ఆందోళన సుదీర్ఘంగా సాగేలా చూసేందుకు ప్రయత్నాలు జరిగాయని, తద్వారా సేవలు, ఇతర నిత్యావసర సరఫరాలకు ఆటంకం కలిగిందని ఎఫ్ఐఆర్ పేర్కొంది.

జనవాహిణి
శుక్రవారం 13 -10-2023

# సంపాదకీయం

## అన్ని పార్టీలదీ అధికార దాహమే!

ఎన్నికల్లో లబ్ధిపొందడం, అధికారంలో కొనసాగడం, తమకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకోవడం..అదే పాలనగా అద్భుతమైన పాలనా తీరుగా అభివర్ణిస్తూ పాలక పార్టీలు ప్రజలను వంచిస్తున్నాయి. ఎన్నికల్లో ప్రజలను బురిడీ కొట్టించడం కోసం బిజెపి, కాంగ్రెస్ సహా ప్రాంతీయ పార్టీలు పోటీపడుతున్నాయి. ప్రజలకు అరచేతిలో స్వర్గం చూపిస్తున్నాయి. కొండమీది కోతిని తెచ్చి ఇస్తామని అంటున్నాయి. అలవికాని ఆశలు చూపుతున్నాయి. ఆచరణ సాధ్యం కాని హామీలు ఇస్తున్నాయి. భారత్‌లో రాజకీయాలను రానురాను..తమ స్వంత వ్యవహారాల్లాగా మార్చుకోవడం జాతీయస్థాయిలో అయినా, ప్రాంతీయ స్థాయిలో అయినా ఆయా పార్టీలు అలవర్చుకున్నాయి. అధికారంలోకి వస్తేచాలు..ఏదైనా చేయవచ్చన్న ధీమాలో పార్టీలు ఉన్నాయి. అక్రమ సంపాదనలు, అధికార దర్పం సాధారణ విషయంగా మారుతోంది. కేంద్రంలోని బిజెపి, కాంగ్రెస్‌తో పాటు రాష్ట్రాల్లోని ప్రాంతీయ పార్టీలు ఇందుకు అతీతులేం కాదన్న రీతిలో పరిస్థితులు ఉన్నాయి. అధికారం లో ఉంటే అదేదో తమ సొంత వ్యవహారాల్లో చేసేస్తున్నారు. చట్టాలు, రాజ్యాంగం అన్నీ మరచిపోతున్నారు. తాము చేస్తున్నదే సరైన విధానం అన్న రీతిలో వ్యవహరిస్తున్నారు. అన్నిచోట్లా ఆధిపత్య రాజకీయాలు నడుస్తున్నాయి. ఈ నిరంకుశత్వ విధానాల కారణంగా ప్రజలకు చేటుగా తయారయ్యింది. రాష్ట్రానికి అన్యాయం చేస్తున్న ఎపికి చెందిన పార్టీలు బిజెపిని మాత్రం ప్రశ్నించడం లేదు. వైసిపి, టిడిపిలు పరస్పర కలహం వల్ల నష్టపోతున్నది ప్రజలే అని గుర్తించడం లేదు. పరస్పర విరుద్ధమైన వైసిపి, టిడిపి, జనసేన మూడింటినీ లోబర్చుకోవడం కోసం మరోవైపు కేంద్రంలోని బిజెపి చేయని ప్రయత్నాలు లేవు. తెలంగాణ లోనూ బిఆర్‌ఎస్ పైనా బిజెపి ఒత్తిడి పెంచడం చూస్తున్నాం. అలాగే అధికారంలో ఉన్న వైసిపి, బిఆర్‌ఎస్‌లు కూడా అధికార దుర్వినియోగంలో ముందున్నాయి. తమకు ఎదురులేదన్న రీతిలో పాలకులు ఉన్నారు. ప్రాంతీయ పార్టీలు పరస్పర కలహాలతో జుట్టును కేంద్రం చేతుల్లో పెడుతున్నారు. దీంతో పరిస్థితి దారుణంగా తయారైంది. లౌకిక ప్రజాస్వామ్యాన్ని, సమాఖ్య తత్వాన్ని కాలరాచే రాజకీయ దాడులకూ, కుయుక్తులకూ పాలకుల తీరు అద్దం పడుతున్నది. ప్రాంతీయ పార్టీలు తమ మనుగడ కోసం కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీకి తలవంచుతున్న తీరు అత్యంత దుర్మార్గం కాక మరోటి కాదు. దీనికితోడు ఆయా పార్టీలు కూడా కేంద్రంలో ఉన్న పార్టీలకు తలొగ్గి తమ పబ్బం గడుపుతున్నాయి. వచ్చే ఎన్నికల నాటికి ఎలాగోలా ప్రత్యక్ష పరోక్ష మద్దతుదారులను పెంచుకోవడం ద్వారా అధికారన్ని మరింత పదిలం చేసుకోవాలన్న ఎత్తుగడలో బిజెపి ఉంది. ఒక దశలో మోడీ విధానాలపై విరుచుకుపడిన కెసిఆర్ ఇటీవల మౌనం దాల్చడంతో బిజెపి, బిఆర్‌ఎస్‌లు మళ్లీ దగ్గరయ్యాయనే సందేహాలు వస్తున్నాయి. పారదర్శకత లేని పాలక పార్టీల వ్యూహాలు, అవకాశవాదాలు ప్రజలకు పెద్దగా ఉపయోగం లేదు. ఓట్ల వేటకోసం ఎపి సిఎం జగన్ మాత్రం కేవలం డబ్బుల పందేరాన్ని నమ్ముకున్నారు. టిఆర్‌ఎస్ కాస్తా బిఆర్‌ఎస్‌గా మారిన తర్వాత దేశవ్యాపితంగా ప్రత్యామ్నాయం తీసుకొస్తామని అన్న కెసిఆర్ ప్రగతిభవన్‌కు పరిమితం అయ్యారు. . అయితే తాము ప్రస్తుతానికి మహారాష్ట్రలో మాత్రమే పోటీ చేస్తామని ఇటీవల కెటిఆర్ స్పష్టీకరించారు. బిఆర్‌ఎస్ నేస్తంగా వున్న మజ్లిస్ నేత ఒవైసీ కూడా మూడో ఫ్రంట్ కెసిఆర్ నాయకత్వాన ఏర్పడాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సర్వేలు కాంగ్రెస్‌కు అనుకూలంగా వుండగా బిజెపి నేతలు మాత్రం తమకు అనుకూలంగా వుంటాయనీ హంగ్ సభలో బిజెపినే ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ప్రకటించారు. టిడిపి అనుకూల ఓటర్లు ఆంధ్ర ప్రాంత ఓటర్ల కోసం ఇదంతా చేస్తున్నారనే భావన బలపడింది. బిజెపి కూడా రకరకాలుగా స్పందించింది. తెలంగాణలో బిఆర్‌ఎస్ వ్యతిరేక ఓట్లలో చీలిక తేవడానికే బిజెపి కుట్రలు చేస్తున్నదని అనేకులు భావిస్తున్నారు. కాంగ్రెస్‌లో అనేక సమస్యలు, అనైక్యతలు వున్నా బిఆర్‌ఎస్‌కు అదే ప్రధాన ప్రత్యర్థి అని కెసిఆర్ కూడా అంగీకరించి వున్నారు. అందువల్లనే బహుశా దానికి అవకాశం లేకుండా చేయడం కోసం మోడీ రంగంలోకి దిగారనుకోవాల్సి వుంటుంది. దక్షిణాదిన అసలే టికానా లేని బిజెపి కాంగ్రెస్‌కు ఏ విధంగానూ అవకాశం ఇవ్వకూడదనే గట్టి వైఖరితో వుంది. మరోవైపు చంద్రబాబు అరెస్టు కేంద్ర బిజెపి అండదండలు కనీసం ఆమోదం లేకుండా జరిగి వుండదని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. తెలుగుదేశంలోనూ చాలా మందిలో ఇదే భావం వుంది. అయినా సరే ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి లోకేష్, బాలకృష్ణ, అచ్చెంనాయుడు వంటి వారు బిజెపికి సంబంధం లేదని పదేపదే చెబుతున్నారు. ఆ బిజెపి నేతలతో కలసి మాట్లాడితే ఏదో ఉపశమనం దొరుకుతుందని ఢిల్లీలో మకాం వేసి మంతనాలు జరుపు తున్నారు. గతంలో చంద్రబాబు, ఇప్పుడు పవన్ కళ్యాణ్ మోడీ సర్కారును పోటీపడి పొగుడుతూనే వున్నారు. కేంద్రంలో మోడీని, రాష్ట్రంలో జగన్‌ను ఓడించడం కోసం టిడిపి, జనసేనలతో కలసి వెళ్తామని సిపిఐ ప్రకటించింది. బిజెపితో ప్రత్యక్ష పరోక్ష అవగాహన అనుబంధం వున్న వారెవరితోనూ కలిసే అవకాశమే లేదని సిపిఎం నాయకులు వెల్లడించారు. ఏక కాలంలో పరస్పర విరుద్ధమైన వైసిపి, టిడిపి, జనసేన మూడింటినీ లోబర్చుకోవడమే గాక బిఆర్‌ఎస్ పైనా ఒత్తిడి పెంచడం చూస్తున్నాం. తమలో తాము కలహించుకుంటూ రాష్ట్రానికి అన్యాయం చేసే ఈ పార్టీలు బిజెపిని మాత్రం ప్రశ్నించడం లేదు. పైపెచ్చు పరస్పర కలహాలతో జుట్టు దాని చేతుల్లోనే పెడుతున్నారు.



# కాంగ్రెస్‌ను నమ్ముకుంటే ప్రజలకు శఠగోపం

## ఎవరొచ్చినా 24 గంటల కరెంట్ కట్ - ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి



నిజామాబాద్,అక్టోబర్12 కాంగ్రెస్‌ను నమ్ముకుంటే ప్రజలకు శఠగోపం తప్పదని, అధికారం కోపం వారు తన్నులాడుకోవడం కూడా తప్పదని ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అన్నారు. అధికారం కోసం కాంగ్రెస్ నేతలు ఎంతకైనా తెగిస్తారని మండిపడ్డారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కరెంట్ మాటలే ప్రజలు గుర్తించి నడచుకోవాలన్నారు. ప్రజలు జాగ్రత్తగా లేకపోతే తెలంగాణ భవిష్యత్తు ప్రమాదంలో పడే అవకాశం ఉందని హెచ్చరించారు. రేవంత్‌రెడ్డి పార్టీ టికెట్లను అమ్ముకుంటున్నట్లు వస్తున్న ఆరోపణలు చూస్తుంటే ఆ పార్టీ ఎంతకు దిగజారిందో అర్థం చేసుకోవచ్చని అన్నారు. సొంత పార్టీ అభ్యర్థులనే దోచుకుంటున్నకాంగ్రెస్ నాయకులు, పొరపాటున అధికారంలోకి వస్తే ప్రజలను కూడా దోచుకుంటారని హెచ్చరించారు. రైతులకు 24 గంటల కరెంట్ ఉచితంగా ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని, మూడు గంటలు చాలన్న రేవంత్ రెడ్డి ఎలాంటి లీడరో ప్రజలు గుర్తించాలని అన్నారు. విద్యుత్ రంగాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దని అన్నారు. దశాబ్దాలు కొట్లాడిన బాగుపడని తాండాలు ఇప్పుడు కేసీఆర్ నాయకత్వంలో బాగుపడుతున్నాయి. గిరిజనులకు కేసీఆర్ ఆత్మగౌరవాన్ని ఇస్తున్నారు. కేసీఆర్ ప్రభుత్వం వచ్చాక ప్రతి జిల్లాకు మంచి నీళ్లు అందాయి. అన్నిరంగాల్లో తెలంగాణ అభివృద్ధి చెందుతోందని అన్నారు. ప్రచారంలో ఇవన్నీ తాము ప్రజలకు వివరిస్తున్నామని అన్నారు. జనంలో బీఆర్‌ఎస్ పార్టీపై స్పందన బాగా కనిపిస్తుంది. ఒక్క చోట కూడా ప్రభుత్వంపై వ్యతిరేకత కనిపించటం లేదన్నారు. మళ్లీ కేసీఆర్ సీఎం అయితేనే అన్నిరంగాలు బాగుపడతాయని జనం నమ్ముతున్నారు. ఎన్నికలు వస్తున్నాయనే కాంగ్రెస్ నాయకులు కల్ల బొల్లి మాటలతో మభ్యపెట్టడానికి బస్సుయాత్రతో వస్తారు. వారిని నమ్మితే బతుకులు ఆగం అవుతాయని అన్నారు. ఇన్నేళ్లలో ఏం చేయని కాంగ్రెస్, బీజేపీ పార్టీల నేతలు మళ్లీ ఓట్లు అడగడానికి వస్తున్నారు. దేశంలో తెలంగాణను కేసీఆర్ నంబర్ వన్ స్థానంలో నిలిపారు. కాంగ్రెస్ పార్టీకి ఒక్క ఛాన్స్ కాదు, లక్ష ఛాన్సులు ఇచ్చినా దేశం బాగుపడ దన్నారు.. వచ్చే ఎన్నికల్లో సమష్టిగా పనిచేసి నియోజకవర్గంలో విజయ బావుటాను ఎగురవేద్దామని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కార్యకర్తలకు ఎలాంటి ఆపద వచ్చినా తాను అండగా ఉంటానని భరోసానిచ్చారు. తన ఇంటి తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని, ఎవరైనా తన ఇంటికి వచ్చి మాట్లాడవచ్చన్నారు. పార్టీ నాయకుల మోసపూరిత మాటలు నమ్మొద్దన్నారు.

# హమాస్ దాడిలో ఇరాన్ పాత్రపై మరోమారు స్పందించిన అమెరికా



వాషింగ్టన్, అక్టోబర్ 12(ఆర్‌ఎన్‌ఎ): ఇజ్రాయెల్‌పై హమాస్ దాడుల వెనుక ఇరాన్ పాత్రపై నిర్దిష్ట సమాచారమేమీ లేదని అమెరికా తెలిపింది. మిలిటెంట్ల గ్రూపులోని పోరాట విభాగానికి నిధులు అందిస్తున్నట్లు మాత్రం స్థూలంగా కనిపిస్తోందని పేర్కొంది. 'హమాస్‌కు పోరాటంలో సింహభాగం నిధుల్ని ఇరాన్ సమకూరుస్తోంది. మొదటి నుంచీ మేం ఇదే చెబుతున్నాం. వారికి కావాల్సిన శిక్షణ ను ఆ దేశమే ఇచ్చింది. ఇతరత్రా శక్తిసామర్థ్యాలను అదే సమకూర్చింది. చాలాఏళ్లుగా హమాస్‌తో వారు సంప్రదింపుల్లో ఉన్నారు. ప్రస్తుత పరిణామాలకు ఇవన్నీ కలిసి కారణమయ్యాయి. దాడి గురించి ఇరాన్‌కు ముందే తెలుసా, ఆ దేశమే దానికి ప్రేరేపించిందా అనేది మాకు తెలియదు. వీటిపై ఇజ్రాయెల్‌తో రోజువారీ ప్రాతిపదికన మాట్లాడుతున్నాం' అని అమెరికా జాతీయ భద్రత సలహాదారుడు జేక్ సులివాన్ విలేకరులకు చెప్పారు. అటు ఉక్రెయిన్‌కు, ఇటు మిత్రదేశమైన ఇజ్రాయెల్‌కు అన్నివిధాలా తమ సహకారం కొనసాగుతుందని చెప్పారు. ఇక, హమాస్ దాడుల్లో 22 మంది అమెరికన్లు మరణించారని అధ్యక్షుడు జో బైడెన్ తెలిపారు. మరికొంతమంది గాజాలో బందీలుగా ఉన్నారని చెప్పారు. పశ్చిమాసియా ఘర్షణ నేపథ్యంలో ఆయన మాట్లాడారు. హమాస్ కు మద్దతుగా దాడులకు దిగవద్దని ఇరాన్‌తోపాటు లెబనాన్‌లోని హెజ్‌బొల్లా మిలిటెంట్లను హెచ్చరిం చారు. అమెరికా నుంచి తొలి విడత ఆయుధ సామగ్రి ఇజ్రాయెల్ చేరుకుంది. బుధవారం కార్గో విమానంలో ఇవి వచ్చాయని పేర్కొంటూ ఇజ్రాయెల్ సైన్యం ఒక వీడియోను విడుదల చేసింది. బైడెన్ వ్యాఖ్యలపై హమాస్ స్పందించింది. అవి పక్షపాతంతో కూడుకున్న వ్యాఖ్యలని విమర్శిం చింది. ఇజ్రాయెల్ ఆక్రమణలను అడ్డుకోవడానికి పోరాడటం పాలస్తీనా వాసుల హక్కని స్పష్టంచేసింది.

# కాంట్రాక్టు మహిళా ఉద్యోగికీ ప్రసూతి సెలవులు ఇవ్వాల్సిందే



న్యూ ఢిల్లీ, అక్టోబర్ 12 కాంట్రాక్టు ఉద్యోగినికీ ప్రసూతి సెలవులు ఇవ్వాల్సిందేనని ఢిల్లీ హైకోర్టు స్పష్టంచేసింది. ప్రసూతి సెలవులను నిరాకరించడం అమానవీయమని కూడా కోర్టు ఈ సందర్భంగా పేర్కొంది. కాంట్రాక్టు ఉద్యోగం అనే సాకు చెప్పి సెలవులను నిరాకరించడం ఆమె ప్రాథమిక హక్కులను కాలరాయడమే అంది. ఢిల్లీ యూనివర్సిటీలో కాంట్రాక్టు పద్ధతిలో సహాయకు రాలిగా పని చేస్తున్న ఓ ఉద్యోగిని ప్రసూతి సెలవులు తీసుకోగా.. ఆమెను యూనివర్సిటీ సర్వీస్ నుంచి తొలగించింది. దీనిపై ఆమె ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌ను జస్టిస్ చంద్రధరి సింగ్ విచారణ చేపట్టారు. కాంట్రాక్టు ఉద్యోగం అయినంత మాత్రాన నోటీసులు లేకుండా ఉద్యోగం నుంచి తొలగించడం చట్టవిరుద్ధమని హైకోర్టు పేర్కొంది. వెంటనే ఆమెను సర్వీసులోకి తీసుకొని, నష్టపరిహారంగా రూ.50 వేలు చెల్లించాలని యూనివర్సిటీని ఆదేశించింది.

# ఈ నెల 21న గగన్‌యాన్ మిషన్ తొలి పరీక్ష



సూళ్లూరుపేట,అక్టోబర్ 12 గగన్‌యాన్ మిషన్‌లో భాగంగా మొట్టమొదటి వెహికల్ డెవలప్‌మెంట్ ఫ్లైట్(టీవీ-డీ1)ను ఈ నెల 21న తిరుపతి జిల్లా శ్రీహరికోట నుంచి చేపట్టనున్నారు. దీని కోసం వాహనాన్ని మొదటి ప్రయోగ వేదికపైకి తీసుకొచ్చారు. పరీక్షలో భాగంగా మాడ్యూల్‌ను అంతరిక్షంలోకి పంపడం, దానిని సముద్రంలో పడేలా చేయడం, అనంతరం మాడ్యూల్‌ను స్వాధీనం చేసుకుని పునర్వినియోగానికి సిద్ధం చేయడం వంటివి చేపట్టనున్నారు. నావికాదళం ఇప్పటికే మాడ్యూల్‌ను తిరిగి పొందేందుకు అవసరమైన మాక్ ఆపరేషన్లను చేపట్టింది. సిబ్బంది మాడ్యూల్‌తో పాటు టీవీ-డీ1 క్రూఎస్కేప్ సిస్టమ్‌ను ఇస్రో పరీక్షించనుంది. అంతరిక్షంలో వ్యోమనౌక సమస్యను ఎదుర్కొంటే సిబ్బందిని తిరిగి భూమికి తీసుకురావడంలో ఇది సాయపడ నుంది. ప్రయోగం విజయవంతమయితే మొదటి మానవరహిత గగన్‌యాన్ మిషన్‌గా ఇది నిలవనుంది.

## ఎనిమిది రోజుల్లో 108 మంది మృతి

ముంబయి, అక్టోబర్ 12 బీజేపీ అధికారంలో ఉన్న మహారాష్ట్రలోని సర్కార్ దవాఖా నాల్లో నెలకొన్ని అధ్వాన పరిస్థితులు రోగుల ప్రాణాల్ని బలికొంటున్నాయి. నాందేడ్ ప్రభుత్వ ఆసుపత్రిలో గత 24 గంటల్లో (బుధవారం ఉదయం 8గంటల నాటికి) మరో 11 మంది రోగులు ప్రాణాలు కోల్పోయినట్టు అధికారులు తెలిపారు. ఇక్కడ గత 8 రోజుల్లో మొత్తం మరో 108 మంది రోగులు చనిపోయారు. సెంట్రల్ నాందేడ్‌లోని శంకర్రావు చవాన్ ప్రభుత్వ మెడికల్ కాలేజీ, దవాఖాన డీన్ శ్యామ్ వాకోడే ఈ మరణాలపై మాట్లాడుతూ దవాఖానలో 24 గంటల్లో సగటు మరణాల రేటు 11కు తగ్గించగలిగామని అన్నారు. దవాఖానలో వైద్య సేవలపై విపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. నాందేడ్ దవాఖానలోని 'ఎన్‌ఐసీయూ'లో కేవలం ముగ్గురు నర్సులతో వైద్య సేవలు అందిస్తున్నారని మాజీ సీఎం అశోక్ చవాన్ తప్పుబట్టారు.

...

# పశ్చిమాసియా శాంతి చర్చల పునరుద్ధరణకు రష్యా, చైనాల పిలుపు



గాజా,అక్టోబర్ 12ఇజ్రాయిల్ పైన పాలస్తీనా మిలిటెంట్ గ్రూపు హమాస్ చేసిన మెరుపు ఆకస్మిక దాడులపైన అత్యవసరంగా చర్చించటానికి సమావేశమైన ఐక్యరాజ్య సమితి భద్రతామండలిలో రష్యా, చైనాలు మధ్యప్రాచ్య శాంతి చర్చల పునరుద్ధరణ జరగాలని వాదిం చాయి. యుద్ధ విరమణ తక్షణమే జరగటం ముఖ్యం. ఎప్పటినుంచో ఆగిపోయిన అర్థవంతమైన చర్చలు జరగాలంటే కాల్పుల విరమణ అవసరమని రష్యా శాశ్వత ప్రతినిధి వాస్సిలీ నెబెన్జియా భద్రతామండలిలో చేసిన ఉపన్యాసంలో పేర్కొంది. పౌరులపైన జరిగిన దాడులన్నింటినీ రష్యా ఖండించిందని నెబెన్జియా ప్రకటించింది. ప్రపంచం రెండు రాజ్యాల పరిష్కారానికి చొరవ చూపాలని చైనా రాయబారి జాంగ్ జున్ భద్రతామండలి సమావేశానికి ముందే [redacted] ఏకాభిప్రాయం లేనందున భద్రతామండలి ఎలాంటి సంయుక్త ప్రకటననూ విడుదల చేయలేదు. పాలస్తీనా సమస్యను పరిష్కరించటంలో అమెరికా పాలస్తీనా ప్రజల ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకోలేదని రష్యా అధ్యక్షుడు పుతిన్ అన్నారు. ఐక్యరాజ్య సమితికి చెందిన భద్రతామండలి చేసిన తీర్మానాలకనుగుణంగా పాలస్తీనా ప్రజలకు ప్రత్యేక స్వతంత్ర రాజ్యాన్ని ఏర్పాటు చేయటం మినహా మరో మార్గంలేదని ఆయన ప్రకటించాడు. మాస్కోలో ఇరాకీ ప్రధాని మహమ్మద్ అల్ సుడన్ తో సమావేశమైనప్పుడు పుతిన్ ఈ విషయాలను ప్రస్తావించారు. పాలస్తీనాలో ఇటువంటి పరిస్థితి ఏర్పడటానికి అమెరికానే ప్రధాన కారణమని అంతకుముందు రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లవ్ రోవ్ [redacted] ఖండించమని 15దేశాల సభ్యత్వమున్న భద్రతామండలిని అమెరికా కోరింది. అనేక దేశాలు అందుకు సమ్మతించాయని, అయితే ఏకాభిప్రాయం లేనందున సంయుక్త ప్రకటనను విడుదల చేయటం సాధ్యపడలేదని అమెరికా ఉప రాయబారి రాబర్ట్ ఉడ్ అన్నాడు. ఐక్యరాజ్య సమితి తీర్మానాలను అమలు చేయనందున పాలస్తీనాలో ఒక హింసాత్మక విషవలయం ఏర్పడిందని [redacted] మధ్య ప్రాచ్యంలోను, పాలస్తీనా-ఇజ్రాయిల్ సమస్యను పరిష్కరించేందుకు నియమించబడిన రష్యా, అమెరికా , యూరోపియన్ యూనియన్, ఐక్యరాజ్య సమితితో కూడిన గ్రూపును పనిచేయకుండా చేసింది పశ్చిమ దేశాలేనని రష్యా పేర్కొంది. ప్రస్తుత పరిస్థితికి ఇజ్రాయిల్ కూడా కొంతవరకు కారణమని, శాంతి ప్రక్రియను పునరుద్ధరించాలని అరబ్ దేశాలు [redacted]

# న్యూస్ క్లిక్‌కు బిగుస్తోన్న సీబీఐ ఉచ్చు

న్యూ ఢిల్లీ , అక్టోబర్ 12ఆన్‌లైన్ న్యూస్ పోర్టల్ న్యూస్‌క్లిక్ గత కొన్ని రోజులుగా వార్తల్లో వినిపిస్తున్న పేరు. చైనా నుంచి నిధులు అందుతున్నాయనే ఆరోపణలతో దాని వ్యవస్థాపకుడు ప్రబీర్ పురకాయస్థను ఇటీవల ఢిల్లీ పోలీసులు అరెస్ట్ చేయడం కలకలం రేపింది. సీబీఐ కూడా రంగంలోకి దిగి దర్యాప్తు చేపడుతోంది. అందులో భాగంగా బుధవారం ఉదయం నుంచి న్యూస్ క్లిక్ వ్యవస్థాపకుడు ప్రబీర్ ఇళ్లు, ఆఫీస్‌లో సీబీఐ సోదాలు నిర్వహిస్తోంది. ఏకకాలంలోఇళ్లు, ఆఫీస్‌లో తనిఖీలు చేపట్టారు. ఇప్పటికే, ఆ సంస్థలో పనిచేసే సీనియర్ జర్నలిస్టులు, ఉద్యోగుల ఇళ్లల్లో ఢిల్లీ పోలీసులు సోదాలు చేపట్టారు. ప్రబీర్‌తో పాటు హెచ్‌ఆర్ హెడ్ అమిత్ చక్రవర్తిని అరెస్ట్ చేసి కస్టడీలోకి తీసుకున్నారు. నిధులు వ్యవహారం గురించి వారిని ప్రశ్నిస్తున్నారు. భారత్‌కు వ్యతిరే కంగా ప్రచారం చేసేందుకు న్యూస్ క్లిక్‌కు చైనా నుంచి నిధులు అందినట్లు దర్యాప్తు సంస్థలు ఆరోపిస్తున్నాయి. ప్రబీర్‌పై ఉగ్రవాద వ్యతిరేక చట్టం కింద పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో లోతుగా దర్యాప్తు చేయాల్సి ఉండటంతో సీబీఐ కూడా రంగంలోకి దిగింది. కేసు నమోదు చేసి విచారణ చేపట్టింది. దీంతో న్యూస్ క్లిక్‌కు సీబీఐ ఉచ్చు బిగుస్తోంది. అయితే, 'న్యూస్ క్లిక్' వ్యవస్థాపకుడు ప్రబీర్ పుర్కాయస్థ తదితరులపై ఢిల్లీ పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్, వాస్తవానికి, తీవ్రవాదం మినహా మరే ఇతర నేరాలను వెల్లడించని అస్పష్టమైన ఆరోపణల సమ్మేళనంగా వుంది. 'న్యూస్ క్లిక్'లో ప్రచురితమైన ఏ వార్తా కథనం లేదా సమాచారాన్ని ఉటంకించకుండానే, దేశ భద్రతను దెబ్బ తీయడానికి కుట్ర పన్నడం దగ్గర నుండి 2019 పార్లమెంట్ ఎన్నికలకు అంతరాయం కలిగించడం వరకు, ప్రభుత్వంపై అసంతృప్తికి కారణమవడం నుండి కీలక సేవలకు అంతరాయం కలిగించడం వరకు అనేక నేరాలకు పాల్పడ్డారంటూ ఎఫ్ఐఆర్ పేర్కొంది. కుట్రకు పాల్పడ్డారని, వివిధ గ్రూపుల మధ్య శతృత్వాన్ని పెంపొందించడానికి ప్రయత్నించారంటూ చట్ట వ్యతిరేక కార్యకలాపాల

నిరోధక చట్టం (యు.ఎ.పి.ఎ-ఉపా), ఐపిసి నిబంధనలను వర్తింపచేశారు. చట్టవ్యతిరేక కార్యక లాపంగా లేదా తీవ్రవాద చర్యగా పేర్కొనగలిగే ఎలాంటి విధ్వంసకర చర్యను ఆ ఎఫ్ఐఆర్‌లో ప్రస్తావిం చకపోవడం అన్నింటి కంటే గుర్తుంచ కోదగ్గ అంశంగా వుంది. అరుణాచల్ ప్రదేశ్, కాశ్మీర్‌లు భారత్‌లో భాగం కాదని చూపించే ఇ-మెయిల్స్ మార్పిడి ప్రాతిపదికగా కుట్ర జరిగిం దంటూ ఎఫ్ఐఆర్ ప్రస్తావించింది. 2020-21లో రైతుల ఆందోళన సుదీర్ఘంగా సాగేలా చూసేందుకు ప్రయత్నాలు జరిగాయని, తద్వారా సేవలు, ఇతర నిత్యావసర సరఫరాలకు ఆటంకం కలిగిందని ఎఫ్ఐఆర్ పేర్కొంది.